TELANGANA RISING 2047

RNI.No. TELTEL/2010/32434

# అన్వేషణనేత్రం

ఎడిటర్ : గోల్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :12 సంచిక : 72 | ఆదివారం 12 జులై 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00



2 లో..

వియత్నాంలో ఘోర ప్రమాదం..

## భారతీయులతో వెళ్తున్న పర్యాటక బోటు బోల్తా!


2 లో..

## షాబాద్ ఘటనపై ఎన్‌హెచ్‌ఆర్‌సీకి ఫిర్యాదు.. సీఐ, ఎస్ఐపై చర్యలు కోరుతూ పిటిషన్..


2 లో..

తెలంగాణ బుల్లెట్

## ట్రైన్స్ హబ్‌గా మారబోతోంది: అశ్వినీ వైష్ణవ్

దేశంలో 7 బుల్లెట్ ట్రైన్స్ ప్రకటిస్తే.. అందులో తెలంగాణకు 3 దక్కాయని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ కారణంగానే తెలంగాణకు మూడు బుల్లెట్ ట్రైన్స్ దక్కాయని వెల్లడించారు. తెలంగాణ బుల్లెట్ ట్రైన్స్ హబ్‌గా మారబోతోందని అన్నారు. బుల్లెట్ ట్రైన్స్ అందుబాటులోకి వస్తే.. హైదరాబాద్ నుంచి విజయవాడకు కేవలం 1 గంట 10 నిమిషాలు.. హైదరాబాద్ నుంచి ముంబైకి 2 గంటల 20 నిమిషాలు.. హైదరాబాద్ నుంచి చెన్నయ్‌కి రెండు గంటల్లో వెళ్లవచ్చని చెప్పారు.



# భారత్ లక్ష్యం యుద్ధం కాదు

2 లో..

- ప్రపంచ శాంతి, స్థిరత్వమే తమ విధానం
- సముద్ర భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేస్తున్నాం
- సముద్ర రంగ అభివృద్ధికి ప్రత్యేక మారిటైమ్ డెవలప్‌మెంట్ ఫండ్
- నిఘా వ్యవస్థలతో భారత సాయుధ దళాలను ఆధునికీకరిస్తున్నాం
- ఐఎన్ఎస్ మహేంద్రగిరి జాతికి అంకితం: రాజ్‌నాథ్ సింగ్

**భారత నౌకాదళంలో అత్యాధునిక యుద్ధ నౌక ఐఎన్ఎస్ మహేంద్రగిరి చేరడం దేశ భద్రతకు మరింత బలోపేతం చేస్తుందని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. విశాఖపట్నంలో జరిగిన కార్యక్రమంలో ఐఎన్ఎస్ మహేంద్రగిరిని జాతికి అంకితం చేసిన ఆయన.. ఇది భారత నౌకా దళ శక్తిని మరింత పెంచే కీలక అడుగని పేర్కొన్నారు.**

భారత సముద్ర భద్రతలో విశాఖపట్నం కీలక కేంద్రంగా ఎదిగిందని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు దూరదృష్టితో రాష్ట్రంలో ఏరోస్పేస్, రక్షణ రంగాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని ప్రశంసించారు. దేశ రక్షణ సామర్థ్యాన్ని మరింత పెంచే దిశగా అత్యాధునిక సాంకేతికతపై దృష్టి సారించామని తెలిపారు. ఐదో తరం ఎయిర్‌క్రాఫ్ట్ క్యారియర్ టెక్నాలజీతో పాటు అండర్‌వాటర్ టార్పెడో వ్యవస్థలను అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. కర్నూలును దేశంలో ప్రముఖ డ్రోన్ హబ్‌గా తీర్చిదిద్దే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని వెల్లడించారు.



స్నేహం.. విశ్వాసం.. విలువలే భారత్-

## న్యూజిలాండ్ బంధానికి పునాది


2

న్యూజిలాండ్‌లో భారత ప్రధాని నరేంద్ర మోదీ రెండో రోజు పర్యటన కొనసాగుతోంది. నేడు ఆక్లాండ్‌లో ఆయన ప్రవాస భారతీయులను ఉద్దేశించి ప్రసంగించారు. ఇరు దేశాల మధ్య సంబంధాలు స్నేహం, విశ్వాసం, విలువలు, బలమైన భవిష్యత్తు కోసం పరస్పర నిబద్ధతపై నిర్మితమయ్యాయని ఈ సందర్భంగా చెప్పుకొచ్చారు మోదీ. న్యూజిలాండ్ సంప్రదాయంలో విశిష్ట స్థానం కలిగిన 'వాకా( ను గురించి ప్రస్తావిస్తూ.. 'అదో పడవ మాత్రమే కాదని, ఉమ్మడి ప్రయాణానికి చిహ్నం' అని పేర్కొన్నారు.


2

## షాబాద్ హత్యలపై మంత్రి సీతక్క తీవ్ర దిగ్భ్రాంతి.. కఠిన చర్యలకు ఆదేశం

సెమీకండక్టర్ రంగంలో మరో

## మైలురాయికి చేరిన తెలంగాణ..



2

సెమీకండక్టర్ రంగంలో తెలంగాణ రాష్ట్రం మరో కీలక ముందడుగు వేసింది. దేశంలోనే తొలి సీఎంపీ (కెమికల్ మెకానికల్ పాలిషింగ్) ప్యాడ్ టెక్నాలజీ హబ్ హైదరాబాద్‌లో ప్రారంభమైంది. టీ-వర్క్స్‌లో ఏర్పాటు చేసిన ఈ హబ్‌ను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు ఇవాళ (శనివారం) ప్రారంభించారు. జపాన్‌కు చెందిన తోహో కోకి సంస్థ సాంకేతిక సహకారంతో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. చిప్ తయారీ ప్రక్రియలో అత్యంత కీలకమైన సీఎంపీ ప్యాడ్ టెక్నాలజీ ఇకపై హైదరాబాద్‌లో అందుబాటులోకి రావడంతో దేశీయ సెమీకండక్టర్ పరిశ్రమకు ఊతం లభించనుంది.

## టెహ్రాన్‌లో భారీ పేలుడు శబ్దం.. అసలు కారణం


2

## ఇరాన్‌పై వెయ్యి మిస్సైళ్లతో దాడి: డొనాల్డ్ ట్రంప్ వార్నింగ్..


2

# భారత్ లక్ష్యం యుద్ధం కాదు


## ప్రపంచ శాంతి, స్థిరత్వమే తమ విధానం

## సముద్ర భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేస్తున్నా

## సముద్ర రంగ అభివృద్ధికి ప్రత్యేక మారిటైమ్ డెవలప్‌మెంట్ ఫండ్

## నిఘా వ్యవస్థలతో భారత సాయుధ దళాలను ఆధునికీకరిస్తున్నాం

## ఐఎన్ఎస్ మహేంద్రగిరి జాతికి అంకితం: రాజ్‌నాథ్ సింగ్



విశాఖపట్నం: అన్వేషనేత్రం ప్రతినిధి

భారత నౌకాదళంలో అత్యాధునిక యుద్ధ నౌక ఐఎన్ఎస్ మహేంద్రగిరి చేరడం దేశ భద్రతకు మరింత బలోపేతం చేస్తుందని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. విశాఖపట్నంలో జరిగిన కార్యక్రమంలో ఐఎన్ఎస్ మహేంద్రగిరిని జాతికి అంకితం చేసిన ఆయన.. ఇది భారత నౌకాదళ శక్తిని మరింత పెంచే కీలక అడుగని పేర్కొన్నారు. భారత సముద్ర భద్రతలో విశాఖపట్నం కీలక కేంద్రంగా ఎదిగిందని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు దూరదృష్టితో రాష్ట్రంలో ఏరోస్పేస్, రక్షణ రంగాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని ప్రశంసించారు. దేశ రక్షణ సామర్థ్యాన్ని మరింత పెంచే దిశగా అత్యాధునిక సాంకేతికతపై దృష్టి సారించామని తెలిపారు. ఐదో తరం ఎయిర్‌క్రాఫ్ట్ క్యారియర్ టెక్నాలజీతో పాటు అండర్‌వాటర్ టార్పెడో వ్యవస్థలను అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. కర్నూలును దేశంలో ప్రముఖ డ్రోన్ హబ్‌గా తీర్చిదిద్దే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, అడ్వాన్స్‌డ్ షిప్ టెక్నాలజీ, డ్రోన్ టెక్నాలజీ, పూర్తి స్థాయి నిఘా వ్యవస్థలతో భారత సాయుధ దళాలను ఆధునికీకరిస్తున్నామని రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. కొత్త సాంకేతికత యుద్ధ అవసరాలకే కాకుండా విపత్తుల సమయంలో ఇతర దేశాలకు సహాయం చేయడంలో కూడా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. భారత్ లక్ష్యం యుద్ధం కాదని, ప్రపంచ శాంతి, స్థిరత్వమే తమ విధానమని ఆయన స్పష్టం చేశారు. ఆపరేషన్ సింధూర్ యుద్ధం కాదని, భారత భద్రతకు ముప్పు వాటిల్లితే దేశం ఎలా స్పందిస్తుందో ప్రపంచానికి చూపించిన చర్య అని వ్యాఖ్యానించారు. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో సముద్ర భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేస్తున్నామని, భారత్ వ్యతిరేక శక్తులకు అవసరమైన సమయంలో తగిన సమాధానం ఇస్తామని రాజ్‌నాథ్ సింగ్ హెచ్చరించారు. మారిటైమ్ విజన్-2030 అమలులో భాగంగా సముద్ర రంగ అభివృద్ధికి ప్రత్యేక మారిటైమ్ డెవలప్‌మెంట్ ఫండ్ ఏర్పాటు చేశామని తెలిపారు. షిప్‌బిల్డింగ్ రంగంలో ఎంఎస్ఎంఈలు, స్టార్టప్‌లకు మరిన్ని అవకాశాలు కల్పిస్తున్నామని, భారత్‌ను ప్రపంచ స్థాయి షిప్‌బిల్డింగ్, మెరిటైమ్ ఇన్నోవేషన్ హబ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యమని చెప్పారు. ప్రపంచ స్థాయి మెరిటైమ్ ఎకోసిస్టమ్ నిర్మాణం దిశగా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని రాజ్‌నాథ్ సింగ్ వెల్లడించారు.

# తెలంగాణ బుల్లెట్ ట్రైన్స్ హబ్‌గా మారబోతోంది: అశ్వినీ వైష్ణవ్

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

: దేశంలో 7 బుల్లెట్ ట్రైన్స్ ప్రకటిస్తే.. అందులో తెలంగాణకు 3 దక్కాయని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ కారణంగానే తెలంగాణకు మూడు బుల్లెట్ ట్రైన్స్ దక్కాయని వెల్లడించారు. తెలంగాణ బుల్లెట్ ట్రైన్స్ హబ్‌గా మారబోతోందని అన్నారు. బుల్లెట్ ట్రైన్స్ అందుబాటులోకి వస్తే.. హైదరాబాద్ నుంచి విజయవాడకు కేవలం 1 గంట 10 నిమిషాలు.. హైదరాబాద్ నుంచి ముంబైకి 2 గంటల 20 నిమిషాలు.. హైదరాబాద్ నుంచి చెన్నయ్‌కి రెండు గంటల్లో వెళ్లవచ్చని చెప్పారు.ఆయన తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ.. 'బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్ట్ దేశంలో పెద్ద మార్పునకు శ్రీకారం చుట్టబోతోంది. కొంతమంది దీని క్రెడిట్ తీసుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఈ క్రెడిట్ కేవలం నరేంద్ర మోదీకి మాత్రమే దక్కుతుంది. నరేంద్ర మోదీ.. బడ్జెట్‌లో తెలంగాణకి నిధులు పెంచారు. యూపీఏ ప్రభుత్వం 800 కోట్ల రూపాయలు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు ఇస్తే.. మేము తెలంగాణకు 5000 కోట్ల రూపాయలు ఇచ్చాము' అని అన్నారు.

# స్నేహం.. విశ్వాసం.. విలువలే భారత్-న్యూజిలాండ్ బంధానికి పునాది: మోదీ

ఇంటర్నెట్ డెస్క్: అన్వేషనేత్రం ప్రతినిధి

న్యూజిలాండ్‌లో భారత ప్రధాని నరేంద్ర మోదీ రెండో రోజు పర్యటన కొనసాగుతోంది. నేడు ఆక్లాండ్‌లో ఆయన ప్రవాస భారతీయులను ఉద్దేశించి ప్రసంగించారు. ఇరు దేశాల మధ్య సంబంధాలు స్నేహం, విశ్వాసం, విలువలు, బలమైన భవిష్యత్తు కోసం పరస్పర నిబద్ధతపై నిర్మితమయ్యాయని ఈ సందర్భంగా చెప్పుకొచ్చారు మోదీ. న్యూజిలాండ్ సంప్రదాయంలో విశిష్ట స్థానం కలిగిన 'వాకా( ను గురించి ప్రస్తావిస్తూ.. 'అదో పడవ మాత్రమే కాదని, ఉమ్మడి ప్రయాణానికి చిహ్నం' అని పేర్కొన్నారు. భారత్-న్యూజిలాండ్ వాకా(బోటు) ఇప్పుడు నూతన ప్రయాణాన్ని ఆరంభించేందుకు సిద్ధంగా ఉందని, ఇరు దేశాల మధ్య భాగస్వామ్యం మరింత బలోపేతం కానుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ ప్రయాణం మున్ముందు మరింత విజయవంతమవుతుందనే పూర్తి నమ్మకం తనకుందన్న మోదీ.. అది తనవల్ల కాదని, అందుకు న్యూజిలాండ్‌లోని భారతీయులే కారణమన్నారు. ఆక్లాండ్ నుంచి వెల్లింగ్టన్ వరకు, క్రైస్ట్‌చర్చ్ నుంచి క్వీన్స్‌టౌన్ వరకు విస్తరించి ఉన్న భారతీయ సమాజమే ఈ స్వర్ణయుగ ప్రయాణానికి నిజమైన నావికులని కొనియాడారు. భారతీయుల ప్రతిభను గుర్తించి సరైన అవకాశాలు కల్పించే అద్భుత దేశం న్యూజిలాండ్ అని అన్నారు. ఎయిర్ న్యూజిలాండ్ సీఈఓగా నిఖిల్ రవిశంకర్, గవర్నర్ జనరల్‌గా ఆనంద్ సత్యానంద్, క్రికెట్‌లో రచిన్ రవీంద్ర, ఇష్ సోధి, అజాజ్ పటేల్ వంటి భారత సంతతి వ్యక్తులు రాణించడమే ఇందుకు నిదర్శనమని చెప్పారు. అలాగే ఆ దేశంలోని పలు ప్రాంతాలకు బాంబే హిల్స్, కోరమాండల్, కలకత్తా స్ట్రీట్, ఢిల్లీ క్రెసెంట్, అమృత్‌సర్ స్ట్రీట్ వంటి భారతీయ పేర్లుండటాన్ని ఇరు దేశాల మధ్య ఉన్న అనుబంధానికి సంకేతమని పేర్కొన్నారు.

# వియత్నాంలో ఘోర ప్రమాదం.. భారతీయులతో వెళ్తున్న పర్యాటక బోటు బోల్తా!

హనోయ్, అన్వేషనేత్రం ప్రతినిధి

వియత్నాంలోని ప్రముఖ పర్యాటక ప్రాంతమైన ఫు క్వాక్ ద్వీపం( సమీపంలో ఇవాళ (శనివారం) ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. పలువురు భారతీయ పర్యాటకులతో ప్రయాణిస్తున్న బోటు సముద్రంలో బోల్తాపడింది. ఈ విషయాన్ని వియత్నాంలోని భారత రాయబార కార్యాలయం అధికారికంగా ధ్రువీకరించింది. ప్రస్తుతం స్థానిక అధికారులు ఘటనా స్థలంలో ముమ్మరంగా గాలింపు, సహాయక చర్యలు చేపడుతున్నారు.

### రంగంలోకి సహాయక బృందాలు

ఈ ప్రమాదానికి సంబంధించిన కచ్చితమైన వివరాలు, బోటులో మొత్తం ఎంతమంది పర్యాటకులు ఉన్నారు.. వారి ప్రస్తుత పరిస్థితి ఏమిటన్నది ఇంకా పూర్తిగా తెలియరాలేదు. ఈ ఘటనపై భారత రాయబార కార్యాలయం సామాజిక మాధ్యమం 'ఎ' లో స్పందిస్తూ.. 'ఓ విషాదకరమైన ఘటనలో, కొన్ని గంటల క్రితం వియత్నాంలోని ఫు క్వాక్ ద్వీపం సమీపంలో పలువురు భారతీయ పర్యాటకులతో వెళ్తున్న బోటు బోల్తాపడింది. స్థానిక అధికారులు రెస్క్యూ ఆపరేషన్లు కొనసాగిస్తున్నారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలను సేకరిస్తున్నాం' అని పేర్కొంది.

# షాబాద్ ఘటనపై ఎన్‌హెచ్‌ఆర్‌సీకి ఫిర్యాదు.. సీఐ, ఎస్ఐపై చర్యలు కోరుతూ పిటిషన్..

రంగారెడ్డి: అన్వేషనేత్రం ప్రతినిధి

షాబాద్‌లో సంచలనం సృష్టించిన ఆరుగురి హత్య కేసు మరో కీలక మలుపు తిరిగింది. ఈ కేసులో నిర్లక్ష్యం వహించిన పోలీసు అధికారులపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్‌ఆర్‌సీ)ని న్యాయవాది రామారావు ఇమ్మనేని ఆశ్రయించారు. బాధితురాలి కుటుంబానికి న్యాయం చేయడంతో పాటు విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన షాబాద్ సీఐ కాంతారెడ్డి, ఎస్ఐ రమేశ్‌పై చర్యలు తీసుకోవాలని ఆయన ఫిర్యాదు చేశారు.గతంలో బాధితురాలి తండ్రి అనుమానాస్పద మృతిపై కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేసినప్పటికీ షాబాద్ సీఐ కాంతారెడ్డి, ఎస్ఐ రమేశ్ తగిన విధంగా స్పందించి, చర్యలు చేపట్టకుండా నిర్లక్ష్యం వహించారని న్యాయవాది ఆరోపించారు. ఆ నిర్లక్ష్యమే అనంతరం జరిగిన ఆరు హత్యలకు కారణమైందని పిటిషన్‌లో పేర్కొన్నారు. మరోవైపు, పోక్సో బాధితురాలితో సహా ఆరుగురు ప్రాణాలు తీసిన ప్రధాన నిందితుడైన రాజ్‌కుమార్‌పై చర్యలు తీసుకోవాలని ఎన్‌హెచ్‌ఆర్‌సీకి రామారావు ఫిర్యాదు చేశారు. కేసు విచారణ వేగవంతం చేసి ఆ సైకో కిల్లర్‌కు కఠిన శిక్ష పడేలా చూడాలని ఆయన కోరారు

బాధితురాలి కుటుంబంలో మిగిలిన సభ్యులకు తక్షణమే భద్రత కల్పించడంతో పాటు ప్రభుత్వం తరఫున తగిన పరిహారం అందించాలని పిటిషన్‌లో విన్నవించారు. అయితే, ఎన్‌హెచ్‌ఆర్‌సీ ఈ ఫిర్యాదుపై ఏ విధంగా స్పందిస్తుందన్నది ఆసక్తికరంగా మారింది. కాగా, షాబాద్ ఘటనలో ఇప్పటికే ఎస్ఐ రమేశ్‌ను ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు.

# సెమీకండక్టర్ రంగంలో మరో మైలురాయికి చేరిన తెలంగాణ..

హైదరాబాద్: అన్వేషనేత్రం ప్రతినిధి

సెమీకండక్టర్ రంగంలో తెలంగాణ రాష్ట్రం మరో కీలక ముందడుగు వేసింది. దేశంలోనే తొలి సీఎంపీ (కెమికల్ మెకానికల్ పాలిషింగ్) ప్యాడ్ టెక్నాలజీ హబ్ హైదరాబాద్‌లో ప్రారంభమైంది. టీ-వర్క్స్‌లో ఏర్పాటు చేసిన ఈ హబ్‌ను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు ఇవాళ (శనివారం) ప్రారంభించారు. జపాన్‌కు చెందిన తోహో కోకి సంస్థ సాంకేతిక సహకారంతో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు.చిప్ తయారీ ప్రక్రియలో అత్యంత కీలకమైన సీఎంపీ ప్యాడ్ టెక్నాలజీ ఇకపై హైదరాబాద్‌లో అందుబాటులోకి రావడంతో దేశీయ సెమీకండక్టర్ పరిశ్రమకు ఊతం లభించనుంది. ఈ హబ్ ద్వారా విద్యార్థులు, స్టార్టప్‌లు, పరిశోధకులకు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంపై శిక్షణతో పాటు పరిశోధన, ఉత్పత్తి అభివృద్ధికి అవసరమైన సహకారం అందించనున్నారు. ఈ సందర్భంగా వచ్చే 18 నుంచి 24 నెలల్లో దేశీయంగా సీఎంపీ ప్యాడ్ల తయారీని ప్రారంభించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని మంత్రి శీధర్ బాబు తెలిపారు.సెమీకండక్టర్ తయారీకి అవసరమైన కీలక సాంకేతికతలను తెలంగాణలోనే అభివృద్ధి చేయనున్నట్లు మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రాన్ని దేశంలోని ప్రముఖ సెమీకండక్టర్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన చెప్పుకొచ్చారు. జపాన్‌తో భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేస్తూ అత్యాధునిక సెమీకండక్టర్ టెక్నాలజీ అభివృద్ధికి ఈ హబ్ వేదికగా నిలుస్తుందని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. పరిశోధన నుంచి నైపుణ్యాభివృద్ధి, ప్రోటోటైపింగ్, చిప్ తయారీ వరకు సమగ్ర సెమీకండక్టర్ ఎకోసిస్టమ్‌ను నిర్మించే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం కార్యాచరణ రూపొందించిందని మంత్రి శీధర్ బాబు వెల్లడించారు.

# షాబాద్ హత్యలపై మంత్రి సీతక్క తీవ్ర దిగ్భ్రాంతి.. కఠిన చర్యలకు ఆదేశం

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

రంగారెడ్డి జిల్లా షాబాద్, దైవాలగూడలో జరిగిన ఘోర హత్యల ఘటనపై రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రస్తుతం రాజస్థాన్ పర్యటనలో ఉన్న మంత్రి.. హత్య ఘటనపై కఠిన చర్యలు ఆదేశించారు. ఘటనపై సమాచారం అందిన వెంటనే మంత్రి సీతక్క రాజస్థాన్ నుంచే సంబంధిత పోలీస్ కమిషనర్‌తో ఫోన్ ద్వారా మాట్లాడి వివరాలు సేకరించారు. ఈ దారుణానికి ఒడిగట్టిన నిందితుడిపై చట్టపరంగా అత్యంత కఠినమైన చర్యలు తీసుకోవాలని, కేసు దర్యాప్తును వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.బాధిత కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చిన మంత్రి.. వారికి తక్షణ సహాయం అందించాలని సూచించారు. మహిళలు, పిల్లల భద్రతకు తమ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని, నేరస్థులు ఎంతటి వారైనా చట్టం నుంచి తప్పించుకోలేరని ఆమె హెచ్చరించారు. బాధితులకు పూర్తి న్యాయం జరిగే వరకూ ప్రభుత్వం అప్రమత్తంగా ఉంటుందని స్పష్టం చేస్తూ, బాధిత కుటుంబ సభ్యులకు మానసిక, సామాజిక తోడ్పాటు కల్పించాలని మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారులతో నిర్వహించిన ప్రత్యేక సమీక్షలో మంత్రి సీతక్క ఆదేశాలు జారీ చేశారు.



# టెహ్రాన్‌లో భారీ పేలుడు శబ్దం.. అసలు కారణం ఇదేనన్న ఇరాన్..

హైదరాబాద్: అన్వేషనేత్రం ప్రతినిధి

ఇరాన్ రాజధాని టెహ్రాన్ తూర్పు ప్రాంతంలో శనివారం భారీ పేలుడు శబ్దం వినిపించడంతో స్థానిక ప్రజలు ఒక్కసారిగా ఆందోళనకు గురయ్యారు. పాక్‌దష్త్, ఖియామ్‌దష్త్ ప్రాంతాల ప్రజలు ఈ పేలుడు శబ్దాలను విని దాడులు జరుగుతున్నట్టు భయపడ్డారు. అయితే కొద్దిసేపటికే ఇరాన్ ప్రభుత్వ మీడియా నుంచి స్పష్టత వచ్చింది.ఆ శబ్దాల గురించి ఇరాన్ ప్రభుత్వ మీడియా స్పందిస్తూ.. అది దాడి కాదని స్పష్టం చేసింది. యుద్ధం అనంతరం మిగిలిపోయిన మందుగుండు సామగ్రిని నియంత్రిత పద్ధతిలో నిర్వీర్యం చేస్తున్న సమయంలో జరిగిన పేలుడేనని స్పష్టం చేసింది. ఈ ప్రక్రియ వల్ల ప్రజలకు ఎలాంటి ప్రమాదమూ లేదని, ఎలాంటి ప్రాణనష్టం లేదా ఆస్తి నష్టం జరగలేదని అధికారులు వెల్లడించారు.పేలుడు శబ్దం వినిపించిన వెంటనే దాని మూలం ఏమిటో స్పష్టత లేకపోవడంతో సామాజిక మాధ్యమాల్లో పలు ఊహాగానాలు ప్రచారంలోకి వచ్చాయి . ఇటీవల అమెరికా-ఇరాన్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు మళ్లీ మొదలైన నేపథ్యంలో మరో దాడి జరిగిందేమోనని కొందరు అనుమానాలు వ్యక్తం చేశారు. అయితే ప్రభుత్వం వెంటనే వివరణ ఇవ్వడంతో ఆ సందేహాలకు తెరపడింది.

# ఇరాన్‌పై వెయ్యి మిస్సైళ్లతో దాడి: డొనాల్డ్ ట్రంప్ వార్నింగ్..

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

ఇరాన్‌కు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి ఘాటైన హెచ్చరిక జారీ చేశారు. తనపై హత్యాయత్నం చేయడానికి ఇరాన్ ప్రయత్నిస్తే, ఆ దేశంపై క్షిపణుల వర్షం తప్పదని వార్నింగ్



ఇచ్చారు. తాము ఇప్పటికే 1,000 క్షిపణులను సిద్ధం చేసి ఉంచామని ఆయన పేర్కొన్నారు. అవసరమైతే వేల క్షిపణులతో భారీ ప్రతీకార దాడులు జరుగుతాయని ట్రంప్ తన సామాజిక మాధ్యమ వేదిక 'ట్రూత్' ద్వారా వెల్లడించారు.'నన్ను హత్య చేయాలని ఇరాన్ ప్రయత్నిస్తే భారీ విధ్వంసం తప్పదు. 1,000 క్షిపణులు ఇప్పటికే లక్ష్యాలను గురిపెట్టి సిద్ధంగా ఉన్నాయి. అంతటితోనే ఆగదు. అవసరమైతే మరిన్ని దాడులు జరుగుతాయి. ఇప్పటికే ఈ విషయమై సైన్యానికి ఆదేశాలు అందాయి. ఇరాన్‌లోని అన్ని ప్రాంతాలను ధ్వంసం చేయడానికి అమెరికా సైన్యం సిద్ధంగా ఉంది' అని ట్రంప్ హెచ్చరించారు. తనపై ఇరాన్ హత్యాయత్నం చేసే అవకాశం ఉందని గతంలో కూడా ట్రంప్ ఆరోపించారు . అలాంటి ప్రయత్నం జరిగితే అమెరికా ప్రతిస్పందన అత్యంత తీవ్రంగా ఉంటుందని, ఇరాన్ కీలక సైనిక స్థావరాలపై భారీ దాడులు జరుగుతాయని స్పష్టం చేశారు. కాగా, ఇప్పటికే హోర్ముజ్ జలసంధి, అణు ఒప్పందం వంటి అంశాలపై ఉద్రిక్తతలు కొనసాగుతున్న సమయంలో ఈ హెచ్చరికలు పరిస్థితిని మరింత సంక్లిష్టం చేసే అవకాశం కనబడుతోంది.

# కోదాడలో నియోజకవర్గ కేంద్రంలో 17 కోట్ల రూపాయల తో నూతన ఆర్టీసీ బస్ స్టేషన్‌కు శంకుస్థాపన చేసిన మంత్రులు పొన్నం ప్రభాకర్ గారు, ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు







ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి గారు,ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి గారు ,జిల్లా కలెక్టర్ గారు,ఇతర ముఖ్య నేతలు,అధికారులు..

మంత్రి పొన్నం ప్రభాకర్ గారుకోదాడ నియోజకవర్గ కేంద్రం అధునాతన హంగులతో నూతన ఆర్టీసీ బస్ స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన చేసుకొని భూమిపూజ చేసుకున్న సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు..ప్రజా పాలన ప్రభుత్వం రాగానే రాష్ట్రంలో ముఖ్యమైన ప్రాంతాల్లో ఆర్టీసీ బస్ స్టేషన్ లను నిర్మించడానికి ప్రత్యేక ప్రణాళిక ద్వారా ముందుకు పోతున్నాం..

ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పడగానే 48 గంటల్లో మహాలక్ష్మి పథకాన్ని ప్రారంభించి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించాం.ఇప్పటివరకు 327 కోట్ల మంది మహిళలు జీరో టికెట్స్ ఉపయోగించుకున్నారు..దాదాపు 11400 కోట్ల పైన ఉచిత ప్రయాణం చేసి డబ్బులు ఆదా చేసుకున్నారు.. రాష్ట్రంలో మహిళలు ఎక్కడికి వెళ్లాలన్నా ఉచితంగా బస్సు ప్రయాణం చేస్తున్నారు..రాష్ట్రంలో 65 లక్షల మంది ఆర్టీసీలో ప్రతిరోజు ప్రయాణం చేస్తుంటే అందులో 35 లక్షల మంది అక్కా చెల్లెల్లు ఉచితంగా బస్సు ప్రయాణం చేస్తున్నారు..రాఖీ పౌర్ణమి రోజు చరిత్రలో నిలిచిపోయే విధంగా అక్క చెల్లెలు ప్రయాణం చేశారు..ఆర్టీసీ కార్మికుల సంక్షేమం, సంస్థ అభివృద్ధి ప్రయాణికుల సౌలభ్యం మూడు అంశాలు ప్రాధాన్యత గా నడుస్తుంది.. కొత్త నియామకాలు చేపడుతున్నాము కొత్త బస్సులు కొనుగోలు చేస్తున్నాము కారుణ్య నియమాకాలు చేపట్టాం.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క గారు ఆర్టీసీ కి సహకారం అందిస్తున్నారు..తెలంగాణ ఆర్టీసీని దేశంలోనే నంబర్-1 ప్రజా రవాణా సంస్థగా తీర్చిదిద్దుతాం.. దేశంలోనే ఎక్కడ లేని విధంగా మహిళలు ఉచితంగా ప్రయాణం చేయడమే కాదు మహిళలను ఆర్టీసీ బస్సులకు యజమానులను చేసిన ఘనత ప్రభుత్వంది..గ్రామ గ్రామాన ఎక్కడ బస్సులు అవసరం ఉంటే అక్కడికి బస్సులు నడుపుతుంది..హైదరాబాద్ నగరంలో 327 కొత్త రూట్ లలో బస్సులు నడుపుతున్నాం.7 లక్షల మంది కి బస్ సౌకర్యం అదనంగా కలిగింది..మహిళా సాధికారతకు ప్రభుత్వం కట్టుబడి ఉంది. మహిళల అభివృద్ధిని కొందరు రాజకీయ కారణాలతో అడ్డుకుంటున్నారు.. కోదాడ బస్ స్టేషన్ మోడల్ గా నిర్మించడానికి 17 కోట్లు మంజూరు చేశాం..త్వరలోనే బస్ స్టేషన్ నిర్మాణ పనులు ప్రారంభించి పూర్తి చేయాలి..ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు పీసీసీ అధ్యక్షుడు గా ఉన్నప్పుడు నేను వర్కింగ్ ప్రెసిడెంట్ గా పని చేశా..సీనియర్ రాజకీయ నాయకులు నిరంతరం మీకోసం పని చేస్తున్నారు..



# యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థాన నూతన పాలక మండలి ప్రమాణ స్వీకారోత్సవం ఘనంగా నిర్వహణ

ముఖ్య అతిథులుగా హాజరైన దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య, భువనగిరి ఎంపీ శ్రీ చామల కిరణ్ కుమార్ రెడ్డి.యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్టలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థాన నూతన ట్రస్ట్ బోర్డు (పాలక మండలి) ప్రమాణ స్వీకార మహోత్సవం శనివారం అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధల నడుమ నిర్వహించబడింది. ఈ తెలంగాణ రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ మరియు అటవీ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ గారు ముఖ్య అతిథిగా హాజరుకాగా, ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య గారు, భువనగిరి పార్లమెంట్ సభ్యులు శ్రీ చామల కిరణ్ కుమార్ రెడ్డి గారు పాల్గొని నూతన పాలక మండలి సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.ఆలయ ప్రధాన అర్చకుల వేదమంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాల నడుమ ఆధ్యాత్మిక వాతావరణంలో కార్యక్రమం ప్రారంభమైంది. అనంతరం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థాన నూతన ట్రస్ట్ బోర్డు చైర్మన్‌గా నియమితులైన శ్రీ మన్నె సత్యనారాయణరెడ్డి గారు అధికారికంగా ప్రమాణ స్వీకారం చేశారు..వారితో పాటు నామినేటెడ్ సభ్యులుగా నియమితులైన శ్రీ కొణిదెల సురేఖ, శ్రీ జి. వినోద్ వెంకటస్వామి, శ్రీ చిలప్పగారి విజయరాజం, శ్రీ విజయేందర్ తుల్ల, శ్రీమతి పోచబోయిన ఈశ్వరమ్మ యాదవ్, శ్రీ గుండు మల్లయ్య, శ్రీమతి స్వాతి కంతమనేని, శ్రీ ఎం. రాఘవేంద్ర రావు, శ్రీ డి. లక్ష్మినారాయణ నాయక్‌లు కూడా ప్రమాణ స్వీకారం చేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్,





ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య గారు మాట్లాడుతూ, యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి క్షేత్రం తెలంగాణ రాష్ట్ర ఆధ్యాత్మిక వైభవానికి ప్రతీకగా నిలుస్తోందని అన్నారు. దేశ విదేశాల నుంచి వచ్చే లక్షలాది మంది భక్తులకు మరింత మెరుగైన వసతులు, పారదర్శకమైన పరిపాలన, సత్వర సేవలు అందించేందుకు నూతన పాలక మండలి సమిష్టిగా, అంకితభావంతో పనిచేయాలని సూచించారు. భక్తుల సౌకర్యాల విస్తరణ, పరిశుభ్రత, తాగునీరు, వసతి, క్యూ లైన్ల నిర్వహణ, అన్నదాన సేవలు, పార్కింగ్ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ గారు మాట్లాడుతూ, యాదాద్రి క్షేత్రాన్ని దేశంలోనే అత్యుత్తమ ఆధ్యాత్మిక కేంద్రంగా మరింత అభివృద్ధి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. భక్తులకు మరింత నాణ్యమైన సేవలు అందించే దిశగా ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి (ఈఓ), ఆలయ ప్రధాన అర్చకులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు, నూతన ట్రస్ట్ బోర్డు సభ్యులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు..

# మత్తు పదార్థాలు, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి: ఏసీపీ ఎం. రమేష్



విద్యార్థులు మత్తు పదార్థాలకు పూర్తిగా దూరంగా ఉండాలని, సామాజిక మాధ్యమాలను బాధ్యతాయుతంగా వినియోగించాలని, సైబర్ నేరాల పట్ల ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్ సూచించారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ పరిధిలోని మంథని పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో మంథని గురుకుల పాఠశాలలో శనివారం విద్యార్థులు, వారి తల్లిదండ్రుల కోసం మత్తు పదార్థాల దుష్ప్రభావాలు, సామాజిక మాధ్యమాల ప్రభావం, సైబర్ నేరాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏసీపీ ఎం. రమేష్ మాట్లాడుతూ, పిల్లలను సరైన మార్గంలో తీర్చిదిద్దే బాధ్యతలో తల్లిదండ్రుల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. చిన్నప్పటి నుంచే మంచి విలువలు, క్రమశిక్షణ, బాధ్యతాయుతమైన జీవన విధానాన్ని పిల్లలకు అలవర్చాలని సూచించారు. పిల్లలు ఇంటి నుంచి వెళ్లిపోతామంటూ లేదా అఘాయిత్యాలకు పాల్పడతామంటూ బెదిరించినా భయపడకుండా ప్రేమతో పాటు క్రమశిక్షణతో వారిని సరైన దారిలో నడిపించాలని తల్లిదండ్రులకు సూచించారు.ప్రతిరోజూ పిల్లలతో మాట్లాడడం, వారి స్నేహితుల వర్గం, మొబైల్ ఫోన్ వినియోగం, సామాజిక మాధ్యమాల వినియోగంపై నిరంతరం పర్యవేక్షణ అవసరమని తెలిపారు. తల్లిదండ్రుల అప్రమత్తత, ప్రేమ, మార్గదర్శకత్వంతోనే పిల్లలను చెడు అలవాట్ల నుంచి కాపాడవచ్చని పేర్కొన్నారు.మత్తు పదార్థాల అలవాటు విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేస్తుందని, వాటికి పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు. సామాజిక మాధ్యమాలను అవసరమైన మేరకే వినియోగించాలని, అధిక వినియోగం వల్ల చదువుపై ఏకాగ్రత తగ్గడంతో పాటు మానసిక ఆరోగ్యంపై కూడా ప్రతికూల ప్రభావం పడుతుందని వివరించారు.సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో అపరిచితుల ఫోన్ కాల్స్, సందేశాలు, లింకులు, నకిలీ వెబ్‌సైట్లు, ఆన్‌లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వ్యక్తిగత బ్యాంకు వివరాలు, ఓటీపీలు, పాస్‌వర్డ్‌లు ఎవరికీ వెల్లడించవద్దని, అనుమానాస్పద సంఘటనలు ఎదురైతే వెంటనే పోలీసులకు లేదా సైబర్ హెల్ప్‌లైన్‌కు సమాచారం అందించాలని కోరారు. విద్యార్థులు స్పష్టమైన లక్ష్యంతో చదువుకుని సమాజానికి ఆదర్శప్రాయమైన పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మంథని ఎస్ఐ, పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.






RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్: గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# కాళేశ్వరం సభలో తేలాల్సిన సత్యం





ప్రజాస్వామ్యంలో రాజకీయ విభేదాలు సహజం. కానీ ఆ విభేదాలకు పరిష్కారం వెతికే వేదికలు కూడా ప్రజాస్వామ్య వ్యవస్థే నిర్దేశిస్తుంది. ప్రజా ధనంతో నిర్మించిన ప్రాజెక్టులు, వాటి విజయాలు-వైఫల్యాలు, వాటిపై వచ్చిన ఆరోపణలు -ప్రత్యారోపణలు వీధుల్లో కాదు, శాసనసభలో చర్చించబడితేనే ప్రజాస్వామ్యానికి నిజమైన గౌరవం లభిస్తుంది. ఈ నేపథ్యంలో కాళేశ్వరం ఎత్తిపోతల సాగునీటి పథకంపై ఉమ్మడి అసెంబ్లీ చర్చకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి చేసిన పిలుపు రాజకీయ ఎత్తుగడ మాత్రమే కాదు; రాజ్యాంగబద్ధమైన ప్రజాస్వామ్య బాధ్యతను గుర్తుచేసే ప్రయత్నంగా చూడాలి. కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణ రాష్ట్ర చరిత్రలో అత్యంత భారీ నీటిపారుదల ప్రాజెక్టుగా గుర్తింపు పొందింది. వేల కోట్ల రూపాయల ప్రజాధనంతో నిర్మితమైన ఈ ప్రాజెక్టు రాష్ట్ర అభివృద్ధికి ప్రతీకగా ఒకప్పుడు ప్రశంసలు అందుకుంది. అయితే అనంతర కాలంలో మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణ నాణ్యత, వ్యయభారం, అప్పులు, సాంకేతిక లోపాలు, పరిపాలనా నిర్ణయాలపై అనేక ప్రశ్నలు తలెత్తాయి. రాజకీయ పార్టీలు తమ తమ వాదనలు వినిపిస్తున్నప్పటికీ ప్రజలకు పూర్తిస్థాయిలో వాస్తవాలు తెలియజేసే సమగ్ర వేదిక ఇప్పటివరకు ఏర్పడలేదు. ఇలాంటి సమయంలో అసెంబ్లీలో సమగ్ర చర్చ నిర్వహించాలని ప్రభుత్వం ప్రతిపాదించడం ప్రజాస్వామ్య సంప్రదాయాలను బలోపేతంచేసే చర్య. ఎందుకంటే శాసనసభ అనేది అధికార -ప్రతిపక్షాల మధ్య ఆరోపణలు చేసుకునే స్థలం మాత్రమే కాదు; ప్రభుత్వ నిర్ణయాలను సమీక్షించే అత్యున్నత ప్రజా వేదిక కూడా. అక్కడ ప్రతి మాట అధికారిక రికార్డులో ఉంటుంది. ప్రతి వాదనకు ఆధారాలు సమర్పించాల్సి ఉంటుంది. ప్రజలు కూడా ప్రత్యక్ష ప్రసారాల ద్వారా ఎవరి వాదనలో ఎంత వాస్తవం ఉందో అంచనా వేసే అవకాశం పొందుతారు. ప్రస్తుతం రాజకీయాల్లో మీడియా సమావేశాలు, సోషల్ మీడియా ప్రచారం, రోడ్డు సభలు, భారీ ర్యాలీలు ప్రధాన ఆయుధాలుగా మారాయి. రాజకీయ ప్రచారానికి ఎక్కువ ప్రాధాన్యం ఉంటుంది. కానీ వాస్తవాలను నిర్ధారించే ప్రక్రియకు, గణాంకాలను పరిశీలించే అవకాశానికి పరిమితులుంటాయి. అందుకే రాజ్యాంగ నిర్మాతలు శాసనసభను ప్రజాచర్చకు కేంద్రబిందువుగా రూపొందించారు. కాళేశ్వరం వంటి వేల కోట్ల రూపాయల ప్రాజెక్టు విషయంలో కూడా అదే స్ఫూర్తి అనుసరించాలి. ఈ చర్చలో ప్రధానంగా నిలిచే వ్యక్తి మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్‌రావు. కాళేశ్వరం ప్రాజెక్టు రూపకల్పననుంచి నిర్మాణంవరకు ప్రతి కీలక నిర్ణయంలో ఆయన నాయకత్వం ఉంది. ప్రాజెక్టును తెలంగాణ గర్వకారణంగా ప్రజల ముందుంచిన ఘనత ఆయనదే అయితే, ఇప్పుడు దానిపై వస్తున్న విమర్శలకు సమాధానం చెప్పే బాధ్యత కూడా ఆయనదే. ప్రజాస్వామ్యంలో అధికారంలోఉన్నప్పుడు ప్రశంసలు స్వీకరించిన నాయకుడు, ప్రశ్నలు వచ్చినప్పుడు కూడా అదే ధైర్యంతో ప్రజల ముందు నిలబడాలి. తెలంగాణసమాచారం గత కొంతకాలంగా శాసనసభ చర్చలకు దూరంగా ఉండడం, ప్రత్యక్షంగా సభలో వాదనలు వినిపించకపోవడం వంటి విమర్శలు మాజీ ముఖ్యమంత్రిపై ఉన్నాయి. ఆ విమర్శలకు ముగింపు పలికే అవకాశం ఇదే. సభలో పాల్గొని తన ప్రభుత్వ నిర్ణయాలను సమర్థించుకోవడం, సాంకేతిక అంశాలను వివరించడం, ప్రతిపక్ష ఆరోపణలకు సమాధానమివ్వడం ద్వారా ప్రజల విశ్వాసాన్ని మరింత బలపరచుకోవచ్చు. సభకు దూరంగా ఉండడం కంటే సభలో నిలబడి వాస్తవాలను వివరించడం ప్రజాస్వామ్య నాయకత్వానికి తగిన లక్షణం. అయితే ఈ చర్చ అధికార పార్టీకి కూడా పరీక్షే. రాజకీయ ప్రతీకార ధోరణితో కాకుండా, వాస్తవాలను వెలికితీసే ఉద్దేశంతో ప్రభుత్వం వ్యవహరించాలి. వ్యక్తిగత విమర్శలు, రాజకీయ నినాదాలు, భావోద్వేగ ప్రసంగాలకన్నా సాంకేతిక నివేదికలు, ఆర్థిక లెక్కలు, నిర్మాణ ప్రమాణాలు, నిపుణుల అభిప్రాయాలు, పరిపాలనా నిర్ణయాలపై ఆధారపడిన చర్చసాగాలి. పశ్చిమాసియా అప్పుడు మాత్రమే ఈ చర్చ ప్రజలకు ఉపయోగపడుతుంది. ప్రతిపక్షం కూడా ఇదే స్థాయిలో బాధ్యత ప్రదర్శించాలి. అధికారాన్ని ప్రశ్నించడం ప్రతిపక్ష ధర్మం. అదే సమయంలో గతంలో తీసుకున్న నిర్ణయాలను సమర్థించే బాధ్యత కూడా దానిదే. ఆధారాలతో కూడిన సమాధానాలు ఇవ్వడం, అవసరమైతే లోపాలను అంగీకరించడం, భవిష్యత్తులో మెరుగైన విధానాలను సూచించడంద్వారా రాజకీయ పరిపక్వతను చాటుకోవాలి. ప్రజలు ఇప్పుడు నినాదాలను కాదు, నిజాలను కోరుకుంటున్నారు. కాళేశ్వరం అంశం ఒక రాజకీయ వివాదం మాత్రమే కాదు; అది తెలంగాణ ఆర్థిక వ్యవస్థ, సాగునీటి భవిష్యత్తు, ప్రజా ధన వినియోగం, పరిపాలనా పారదర్శకతకు సంబంధించిన ప్రశ్న. వేలాది రైతుల ఆశలు, లక్షలాది ప్రజల పన్ను సొమ్ము, రాష్ట్ర ఆర్థిక స్థితి ఈ ప్రాజెక్టుతో ముడిపడి ఉన్నాయి. అందువల్ల ఈ అంశంపై ప్రతి రాజకీయ నాయకుడు ప్రజలకు జవాబుదారీగా ఉండాల్సిందే. ప్రపంచవ్యాప్తంగా ప్రజాస్వామ్య వ్యవస్థల్లో పార్లమెంట్లు, శాసనసభలు ప్రభుత్వాలను జవాబుదారులుగా నిలబెట్టే అత్యున్నత సంస్థలుగా నిలిచాయి. తెలంగాణ శాసనసభ కూడా అదే సంప్రదాయాన్ని మరింత బలోపేతం చేయాలి. కాళేశ్వరం చర్చ భవిష్యత్తులో రాష్ట్రంలో ప్రజా ప్రాజెక్టులపై బాధ్యతాయుతమైన చర్చలకు ఆదర్శంగా నిలవాలి.

# బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర లాభాలు 23 శాతం వృద్ధి

**ముంబయి :**

ప్రభుత్వ రంగంలోని బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర (బిఒఎం) ఆకర్షణీయ ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం సెప్టెంబర్‌తో ముగిసిన రెండో త్రైమాసికం (క్యూ2)లో 23 శాతం




వృద్ధితో రూ.1,633 కోట్ల నికర లాభాలు ప్రకటించింది. మొండి బాకీలు తగ్గడంతో పాటుగా నికర వడ్డీ ఆదాయం పెరగడంతో మెరుగైన ఫలితాలను నమోదు చేయగలిగింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.1,327 కోట్ల లాభాలు ప్రకటించింది. ఇదే సమయంలో రూ.6,017 కోట్లుగా ఉన్న వడ్డీ ఆదాయం.. గడిచిన క్యూలో రూ.7,128 కోట్లకు పెరిగింది. 2025 సెప్టెంబర్ ముగింపు నాటికి బిఒఎం స్థూల నిరర్థక ఆస్తులు (ఎన్‌పిఎ) 1.72 శాతానికి పరిమితమయ్యాయి. గతేడాది ఇదే సమయం నాటికి 1.84 శాతం జిఎన్‌పిఎ నమోదయ్యింది. నికర నిరర్థక ఆస్తులు 0.2 శాతం నుంచి 0.18 శాతానికి తగ్గాయి.

# రెండో రోజూ మార్కెట్లకు నష్టాలు

**ముంబయి :**

చైనా, అమెరికా మధ్య నెలకొన్న నూతన వాణిజ్య ఆందోళనలు, టారిఫ్‌ల పెంపు భయాలు మార్కెట్లను ఒత్తిడికి గురి చేస్తోన్నాయి. భారత ఆర్థిక వ్యవస్థలోనూ ఎలాంటి సానుకూల అంశాలు కానరాకపోవడంతో ఇన్వెస్టర్లు అమ్మకాలకు మొగ్గు చూపడంతో వరుసగా రెండో రోజూ సూచీలు నష్టాలను చవి చూశాయి. బిఎస్‌ఇ సెన్సెక్స్ 297 పాయింట్లు లేదా 0.36 శాతం పతనమై 82,030కు పడిపోయింది. అదే బాటలో ఎన్‌ఎస్‌ఇ నిఫ్టీ 81.85 పాయింట్లు లేదా 0.32 శాతం నష్టంతో 25,145 వద్ద ముగిసింది. బిఎస్‌ఇలో బజాజ్ ఫినాన్స్, ట్రెంట్, టాటా స్టీల్, బిఇఎల్ సూచీలు అధిక నష్టాలను చవి చూడగా.. టెక్ మహీంద్రా, ఐసిఐసిఐ బ్యాంక్, పవర్ గ్రిడ్, హెచ్‌యుఎల్ సూచీలు లాభాలను ఆర్జించిన వాటిలో టాప్‌లో ఉన్నాయి. మిడ్‌క్యాప్ సూచీ 0.75 శాతం, స్మాల్ క్యాప్ 0.89 శాతం చొప్పున నష్టపోయాయి.

# రెండు అమెరికా కంపెనీలకు భారత సంతతి సిఇఓల నియామకం

**అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్1బి వీసా నియమాలను కఠినతరం చేస్తున్న నేపథ్యంలో అక్కడి కంపెనీలు మాత్రం సిఇఓ స్థానాలకు భారతీయుల వైపే మొగ్గుచూపుతున్నాయి. తాజాగా అమెరికాలోని రెండు పెద్ద కంపెనీలు భారత సంతతికి చెందిన సిఇఓ (చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్)లను నియమించాయి. దీనిలో మొదటి కంపెనీ అమెరికా టెలికాం దిగ్గజం టిమొబైల్, ఈ కంపెనీకి నవంబర్ 1 నుండి 55 ఏళ్ళ శ్రీనివాస్ శ్రీని గోపాలన్ సిఇఒగా బాధ్యతలు చేపట్టనున్నారు. రెండో కంపెనీ చికాగో %ళౌరి% ముంబై: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్1బి వీసా నియమాలను కఠినతరం చేస్తున్న నేపథ్యంలో అక్కడి కంపెనీలు మాత్రం సిఇఓ స్థానాలకు భారతీయుల వైపే మొగ్గుచూపుతున్నాయి. తాజాగా**

చందా తెలంగాణ వార్తలు వీడియో వార్తలు సేవ ఆంధ్రప్రదేశ్ వార్తలు ఆధ్యాత్మిక పుస్తకాలు ఆన్‌లైన్ వార్తల వీడియోలు స్థానిక టూర్ ప్యాకేజీలు టిమొబైల్ సిఇఒగా శ్రీనివాస్ ఐఐఎం అహ్మదాబాద్ ఆలుమ్నస్ గోపాలన్, ప్రస్తుతం టిమొబైల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్‌గా పని చేస్తున్నారు. 2020 నుండి కంపెనీని నడిపించిన మైక్ సీవర్ట్, కొత్తగా రూపొందించిన వైస్ చైర్మన్ స్థానంలోకి మారుతున్నారు. టిమొబైల్ తదుపరి సిఇఒగా బాధ్యతలు చేపట్టడం గౌరవంగా భావిస్తున్నానని గోపాలన్ లింక్డ్ఇన్‌లో ప్రకటించారు. వినియోగదారులకు కొత్త రీతిలో సేవలందించడానికి సాహసోపేత మార్పులు చేయడం తనకెంతో ఇష్టమైందని అన్నారు. గోపాలన్ వృత్తి జీవితంలో అనేక దేశాలు, రంగాలలో పనిచేసిన అనుభవం ఉంది. హిందుస్తాన్ యూనిలివర్‌లో మేనేజ్‌మెంట్ ట్రైనీగా ప్రారంభించి, భారతి ఎయిర్‌టెల్, వోడాఫోన్, కాపిటల్ వన్, డాయ్చ్ టెలికాం వంటి కంపెనీల్లో సీనియర్ పాత్రలు నిర్వహించారు. జర్మనీలో మొబైల్ మార్కెట్ షేర్ రికార్డు సాధించి, ఫైబర్ నెట్‌వర్క్‌ను కోట్ల హెూమ్‌లకు విస్తరించారు. టిమొబైల్‌లో 5జి, ఎఐ, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ కార్యక్రమాలను నడిపించారు. ఈ సందర్భంగా సీవర్ట్ మాట్లాడుతూ.. గోపాలన్‌ను అత్యంత నై పుణ్యవంతుడు,





**అమెరికాలోని రెండు పెద్ద కంపెనీలు భారత సంతతికి చెందిన సిఇఓ (చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్)లను నియమించాయి. దీనిలో మొదటి కంపెనీ అమెరికా టెలికాం దిగ్గజం టిమొబైల్, ఈ కంపెనీకి నవంబర్ 1 నుండి 55 ఏళ్ళ శ్రీనివాస్ శ్రీని గోపాలన్ సిఇఒగా బాధ్యతలు చేపట్టనున్నారు.**

రెండో కంపెనీ చికాగో కేంద్రంగా ఉన్న బేవరేజ్ దిగ్గజం మోల్సన్ కూర్స్, దీనికి రాహుల్ గోయల్ (49) అక్టోబర్ 1 నుండి కొత్త సిఇఒగా బాధ్యతలు స్వీకరించనున్నారు. – 'మిత్ర మండలి' అందరినీ నవ్విస్తుంది మరిన్ని కనుగొనండి సాంకేతిక గాడ్జెట్లు ప్రభుత్వ ఉద్యోగాలకు కోచింగ్ ఈ-పేపర్ చందా ఈ-పేపరు అద్భుత అవగాహనతో ఉన్న వ్యక్తి అని పేర్కొన్నారు. %ూశ్రీంశీ =ఝు౧% – 'మిత్ర మండలి' అందరినీ నవ్విస్తుంది మోల్సన్ కూర్స్ సిఇఒగా రాహుల్ అమెరికాలో బేవరేజ్ దిగ్గజం మోల్సన్ కూర్స్ రాహుల్ గోయల్‌ను అక్టోబర్ 1 నుండి నూతన అధ్యక్షుడు, సిఇఒగా నియమించింది. 49 ఏళ్ళ గోయల్, గేవిన్ హాటర్స్‌లే స్థానంలో బాధ్యతలు చేపడుతున్నారు. భారతీయుడైన గోయల్ మైసూర్‌లో ఇంజనీరింగ్ చదివి, డెన్వర్‌లో బిజినెస్ స్టడీస్ కోసం అమెరికాకు వెళ్లారు. గోయల్‌కు అమెరికా, బ్రిటన్, భారత్‌లో కూర్స్, మోల్సన్ బ్రాండ్లలో అనుభవం ఉంది. మోల్సన్ కూర్స్ బోర్డు చైర్మన్ డేవిడ్ కూర్స్ మాట్లాడుతూ, సిఇఒ వారసత్వ ప్రక్రియ తర్వాత రాహుల్ సరైన అనుభవం, విజన్ సంస్థ తదుపరి వృద్ధికి దోహదం చేస్తుందని స్పష్టమైందని అన్నారు.

RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్: గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

## బిజినెస్..


# రూపాయి చారిత్రాత్మక పతనం

## డాలర్‌తో పోల్చితే 88.80కు క్షీణత

**ముంబయి :**

అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో రూపాయి విలువ ఆల్‌టైం కనిష్ట స్థాయికి పడిపోయింది. రూపాయి చరిత్రలోనే ఎప్పుడూ లేని స్థాయిలో ఇంట్రాడేలో 88.81కు పతనమయ్యింది. భారత్‌పై అమెరికా వేసిన భారీ టారిఫ్‌లతో దేశీయ ఎగుమతులపై ప్రతికూల ప్రభావం నెలకొనడంతో రూపాయిపై ఒత్తిడి నెలకొందని నిపుణులు పేర్కొన్నారు. మరోవైపు డాలర్ల కొనుగోళ్లకు దిగుమతిదారులు మొగ్గు చూపడం, రూపాయి పతనాన్ని కట్టడి చేయడంలో మోడీ సర్కార్ విఫలం కావడం, స్టాక్ మార్కెట్లలో ఒత్తిడి, ఎఫ్‌ఐఐలు తరలిపోవడం తదితర పరిణామాలు దేశీయ కరెన్సీని రికార్డ్ కనిష్టానికి నెట్టాయి. ఈ నేపథ్యంలోనే మంగళవారం డాలర్‌తో రూపాయి మారకం విలువ మరో 12 పైసలు పతనమై 88.80కి దిగజారింది. ఫారెక్స్ మార్కెట్‌లో ఉదయం 88.73 వద్ద ప్రారంభమైన రూపాయి విలువ ఓ దశలో 88.81 అత్యల్ప స్థాయికి పడిపోయింది. ఇంతక్రితం సెప్టెంబర్ 30న 88.80 కనిష్ట స్థాయిని తాకింది. ఆ తర్వాత ఈ స్థాయిలో పడిపోవడం ఇదే తొలిసారి. రూపాయి విలువ పతనం అంతర్జాతీయ మార్కెట్‌లో దిగుమతులను భారం చేయనున్నాయి. మరోవైపు విదేశీ చెల్లింపుల భారం పెరిగిపోనుంది.






నేడు తెలంగాణ ఇంజనీర్స్ డే సుప్రసిద్ధ నీటిపారుదల ఇంజినీర్ శ్రీ నవాబ్ అలీ నవాజ్ జంగ్ బహాదూర్ నిరుపమాన సేవలు చిరస్మరణీయం... వారి జన్మదినాన్ని తెలంగాణ ఇంజినీర్స్ డే గా జరుపుకోవడం సముచితం, మనందరికీ గర్వకారణం. తెలంగాణ ఇంజనీర్స్ దినోత్సవం సందర్భంగా ఇంజనీర్స్ డే శుభాకాంక్షలు




నేడు తెలంగాణ ఇంజనీర్స్ డే సుప్రసిద్ధ నీటిపారుదల ఇంజినీర్ శ్రీ నవాబ్ అలీ నవాజ్ జంగ్ బహాదూర్ నిరుపమాన సేవలు చిరస్మరణీయం... వారి జన్మదినాన్ని తెలంగాణ ఇంజినీర్స్ డే గా జరుపుకోవడం సముచితం, మనందరికీ గర్వకారణం. తెలంగాణ ఇంజనీర్స్ దినోత్సవం సందర్భంగా ఇంజనీర్స్ డే శుభాకాంక్షలు

# శాస్త్రవేత్తగా ఎంపికైన పులబోయిన సాయి ప్రసాద్‌కు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఘన సన్మానం..

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం బాహుపేట గ్రామానికి చెందిన పులబోయిన సాయి ప్రసాద్ (తల్లిదండ్రులు పులబోయిన రవి, రామ) భారతదేశంలోని అత్యంత ప్రతిష్టాత్మకమైన లిభాభా అణు పరిశోధన కేంద్రం (దీూ=జ -- దీష్ణుఎష్ణు ాశీఎఱష =వంఖుతీఎష్ట్ర జవత్‌తీవ)లో శాస్త్రవేత్తగా ఎంపిక కావడం పట్ల లిఆలేరు ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ శ్రీ బీర్ల ఐలయ్య గారు హర్షం వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా కఠినమైన ఎంపిక ప్రక్రియలో కేవలం 48 మంది మాత్రమే ఎంపిక కాగా, వారిలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన సాయి ప్రసాద్ స్థానం దక్కించుకోవడం రాష్ట్రానికే గర్వకారణమని బీర్ల ఐలయ్య అన్నారు. సాధారణ రైతు కూలీ కుటుంబం నుంచి అత్యున్నత స్థాయికి ఎదిగి యువతకు ఆదర్శంగా నిలిచిన సాయి ప్రసాద్ విజయాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య గారు సాయి ప్రసాద్‌ను శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సన్మానించారు. భవిష్యత్తులో దేశ శాస్త్రసాంకేతిక రంగంలో మరిన్ని విజయాలు సాధించి మన ప్రాంతానికి తెలంగాణకు, దేశానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు..సాయి ప్రసాద్



తల్లిదండ్రులు పులబోయిన రవి, రామ వ్యవసాయ కూలీలుగా జీవనం సాగిస్తూ కుటుంబ పోషణ కోసం ముంబైకి వలస వెళ్లి తమ పిల్లలకు ఉన్నత విద్యను అందించారు. ముగ్గురు సంతానంలో సాయి ప్రసాద్ చిన్నవాడు. ఒక అన్న, ఒక అక్క ఉన్నారు. తల్లిదండ్రుల కష్టం, తన పట్టుదల, నిరంతర శ్రమతో అత్యంత ప్రతిష్టాత్మకమైన దీూ=జలో శాస్త్రవేత్తగా ఎంపిక కావడం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని బీర్ల ఐలయ్య పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట మండల నాయకులు, జిల్లా నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొని సాయి ప్రసాద్‌కు అభినందనలు తెలిపారు.



# వంగపల్లి భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలి -- ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పిలుపు.

రూ.224 కోట్లతో చేపట్టనున్న బీటీ రోడ్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన -- సభలో





పాల్గొననున్న మంత్రులు,ఎంపీ,ఎమ్మెల్యే లు. యాదాద్రి భువనగిరి జిల్లా వంగపల్లి గ్రామంలో రేపు నిర్వహించనున్న భారీ బహిరంగ సభను ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య గారు పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా యాదగిరిగుట్ట పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో శనివారం రోజు మీడియా సమావేశం నిర్వహించిన బీర్ల అయిలయ్య గారు, రేపు నిర్వహించనున్న కార్యక్రమాల వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యాలను కల్పించాలనే లక్ష్యంతో హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ (హామ్) పథకం కింద ఆలేరు నియోజకవర్గంలో సుమారు రూ.224 కోట్ల వ్యయంతో బీటీ రోడ్ల నిర్మాణ పనులకు వంగపల్లి గ్రామంలో ఘనంగా శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారు, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు గారు, భువనగిరి పార్లమెంట్ సభ్యులు శ్రీ చామల కిరణ్ కుమార్ రెడ్డి గారు,ఇతర నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, హాజరుకానున్నట్లు వెల్లడించారు. అలాగే, ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (ప్యాక్స్) నూతన చైర్మన్లు, డైరెక్టర్లను ఇదే వేదికపై ఘనంగా సన్మానించనున్నట్లు తెలిపారు.. రూ.224 కోట్లతో చేపట్టనున్న రహదారి అభివృద్ధి పనులు:

ఆలేరు -- జీడికల్ రహదారి : రూ.17 కోట్లు జీడికల్ -- గుండాల -- మోత్కూర్ రహదారి : రూ.35 కోట్లు వంగపల్లి -- ఖప్రాయిపల్లి రహదారి : రూ.90 కోట్లు ఆలేరు -- జగదేవ్‌పూర్ (చల్లూరు, ఇబ్రహీంపూర్ మీదుగా) : రూ.61 కోట్లు తుర్కపల్లి -- రంగాపూర్ (మాదాపూర్, చీకటిమామిడి మీదుగా) : రూ.20.60 కోట్లు ఈ రహదారుల నిర్మాణ పనులకు సంబంధించి పైలాన్‌ను మంత్రులు ప్రారంభించనున్నట్లు బీర్ల అయిలయ్య గారు తెలిపారు. ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య గారు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో,రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమా ఆటోగ్రాఫ్ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారి సహకారం తో, పంచాయతీరాజ్ శాఖ మంత్రివర్యులు సీతక్క గారి ,రాష్ట్రంలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఆలేరు నియోజకవర్గంలో దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న రహదారి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా ఈ ప్రాజెక్టులు ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఈ రోడ్ల నిర్మాణం పూర్తయితే ప్రజలకు సురక్షితమైన, వేగవంతమైన రవాణా సౌకర్యం అందడంతో పాటు రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్లకు సులభంగా తరలించగలరని, వ్యాపార, పారిశ్రామిక కార్యకలాపాలు మరింత వేగం పుంజుకుంటాయని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధే తమ ప్రభుత్వ లక్ష్యమని, ప్రతి గ్రామానికి మెరుగైన రహదారులు, మౌలిక వసతులు కల్పించేందుకు కృషి కొనసాగుతుందని స్పష్టం చేశారు. రేపు నిర్వహించనున్న ఈ చారిత్రాత్మక బహిరంగ సభకు కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు,ప్యాక్స్ చైర్మన్లు, డైరెక్టర్లు, రైతులు, యువత, మహిళలు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీర్ల అయిలయ్య గారు విజ్ఞప్తి చేశారు..

# ప్రియమైన సోదర సోదరీమణులారా????

ఈరోజు వీకెండ్ సందర్భంగా సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు, వ్యాపారవేత్తలు, యువత, మహిళలు, ప్రతి భారతీయ పౌరుడు ఎస్ఐఆర స్పెషల్ ఇంటెన్సివ్ రివిషన్ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని మనస్ఫూర్తిగా కోరుతున్నాను. మీ ప్రాంతంలోని బీఎల్‌ఓలు దీూాలు బీఎల్‌ఏలు దీూాలుఅందుబాటులో ఉంటారు. వారు ఎవరో తెలియకపోతే, మీ కాలనీ ప్రెసిడెంట్లు లేదా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను సంప్రదించండి. మీకు అవసరమైన పూర్తి సమాచారం, సహాయం అందించబడుతుంది. భారత రాజ్యాంగం మనకు కల్పించిన అత్యంత విలువైన హక్కు ఓటు హక్కు. ఆ హక్కును కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత. అందుకే ప్రతి ఒక్కరూ బూత్ స్థాయిలో జరుగుతున్న ఎస్ఐఆర్ కార్యక్రమంలో పాల్గొని, తమ పేరు ఓటరు జాబితాలో సరిగా ఉందో లేదో తప్పకుండా పరిశీలించండి. మీ అపార్ట్‌మెంట్‌లో లేదా మీ పరిసర ప్రాంతాల్లో ఎవరైనా దొంగ ఓట్లు, డూప్లికేట్ ఓట్లు లేదా అర్హత లేని పేర్లు ఉన్నట్లు గమనిస్తే, సంబంధిత బీఎల్‌ఓలు లేదా బీఎల్‌ఏలకు తెలియజేయండి. అవసరమైతే అధికారికంగా ఫిర్యాదు కూడా




చేయండి. అలాగే కొత్తగా ఓటు హక్కు పొందిన వారు తమ పేరును నమోదు చేసుకోవాలి. మరో ప్రాంతానికి నివాసం మార్చుకున్న వారు తమ కొత్త చిరునామాకు ఓటును మార్చించుకోవాలి. మరణించిన వారి పేర్లు ఓటరు జాబితాలో ఉంటే, వాటిని తొలగించేలా సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలి. ఇప్పటికే కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, కార్పొరేషన్ చైర్మన్, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ శ్రీ బండి రమేష్ గారి నాయకత్వంలో, ప్రభుత్వ అధికారుల సహకారంతో ప్రతి డివిజన్‌లో హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేయబడ్డాయి. మీకు ఏవైనా సందేహాలు, సమస్యలు ఉంటే అక్కడ పూర్తి సహాయం అందించబడుతుంది. ఒక కాంగ్రెస్ పార్టీ యువనాయకుడిగా నేను మీ అందరినీ హృదయపూర్వకంగా కోరేది ఒక్కటే---ఈ వీకెండ్‌ను సద్వినియోగం చేసుకుని ఎస్ఐఆర్ కార్యక్రమంలో పాల్గొనండి. మన ఓటు హక్కును కాపాడుకుందాం. ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేద్దాం.

మన ఓటు -- మన హక్కు.
మన బాధ్యత -- ప్రజాస్వామ్య పరిరక్షణ.
జై కాంగ్రెస్! జై హింద్!
మీ
గాదె శివ
కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ యువనాయకుడు
వసంతనగర్ డివిజన్
చబండి రమేష్ అన్న సేన
చరేవంత్ రెడ్డి అన్న ఫాలోవర్స్

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం,అల్పాహారం అందించాలి

-బడి బాధ్యత పౌరులందరిది!

-విద్యార్థుల సంఖ్యను పెంచడానికి కృషి చేయాలి!

- అంగన్వాడి కేంద్రంలో పుచ్చిపోయిన పప్పు నాసిరకం కోడిగుడ్లు పంపిణీ పై సూపర్వైజర్ కు ఫిర్యాదు! -ప్రజాసంఘాల నేతలు మాదాసి సురేష్, మాదాసి సుదర్శన్, బాగాజీ రజనీకాంత్!

-విద్యార్థుల చేత రాజ్యాంగ పీఠిక పఠనం!





**11/07/2026: ఆత్మకూర్**

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం,అల్పాహారం అందించాలని ప్రజాసంఘాల జేఏసీ చైర్మన్ నేతలు మాదాసి సురేష్,దళిత బహుజన ఫ్రంట్(డిబీఎఫ్) జిల్లా కార్యదర్శి మాదాసి సుదర్శన్,ధర్మ సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు (డిఎస్పి) బాగాజీ రజనీకాంత్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం మండలంలోని నాగయ్యపల్లి ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ప్రభుత్వం అందిస్తున్న అల్పాహారాన్ని వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను రక్షించే బాధ్యత పౌరులందరు తీసుకొని విద్యార్థుల సంఖ్యను పెంచడానికి కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. విద్యార్థుల చేత భారత రాజ్యాంగ పీఠికను చదివించారు. అలాగే అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి రికార్డులను తనిఖీ చేశారు. అంగన్వాడి కేంద్రం ద్వారా పంపిణీ చేసే పప్పు బాలామృతం కోడిగుడ్లను పరిశీలించగా పప్పు పుచ్చిపోయి రంగు మారడంతో పాటు, కోడిగుడ్లు చాలా చిన్నవిగా ఉన్న విషయాన్ని గమనించి ఐసిడిఎస్ సూపర్వైజర్ నసీమా కు ఫోన్ ద్వారా ఫిర్యాదు చేసి కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని వారు కోరారు. అంగన్వాడి కేంద్రం ద్వారా బాలింతలకు,చిన్న పిల్లలకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవేందర్ రెడ్డి,అంగన్వాడి టీచర్ అనోధ ఆయా భాగ్యలక్ష్మి, వార్డు సభ్యులు జినుక సాంబలక్ష్మి అశోక్,మాజీ వార్డు సభ్యులు మాదాసి సాంబయ్య, ప్రజా సంఘాల నాయకులు మాదాసి బిక్షపతి,డాక్టర్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



సూర్యాపేట స్థానిక 37 వ వార్డులో స్పెషల్ ఇంటెన్ సివ్ రివిజన్ రా. ×. =.కార్యక్రమంలో పాల్గొన్న సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ సేవాదల్ జిల్లా అధ్యక్షులు ఆలేటి. మాణిక్యం
జై కాంగ్రెస్, జై టైగర్ శ్రీ రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి గారు, జై కాంగ్రెస్ సేవాదల్



# మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని కలిసిన ఎంఆర్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ

**రాష్ట్ర అభివృద్ధి, సామాజిక న్యాయంపై సుదీర్ఘ చర్చ -- మర్యాదపూర్వక భేటీపై రాజకీయ, సామాజిక వర్గాల్లో ఆసక్తి**



**నల్లగొండ, జులై 11( అన్వేషనేత్రం ప్రతినిధి) :**

ఎంఆర్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ మందకృష్ణ మాదిగ గారు రాష్ట్ర రోడ్లు, భవనాలు ద సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఆత్మీయ వాతావరణంలో జరిగిన ఈ భేటీలో రాష్ట్ర అభివృద్ధి, సామాజిక న్యాయం, బడుగు బలహీన వర్గాల సంక్షేమం, ప్రజా ప్రయోజనాలకు సంబంధించిన పలు అంశాలపై ఇరువురు అభిప్రాయాలు పంచుకున్నట్లు తెలిసింది. రాష్ట్రంలో ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రతి వర్గానికి చేరువ కావడంతో పాటు, సామాజికంగా వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి మరింత ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరంపై చర్చ జరిగినట్లు సమాచారం. ప్రజా సంక్షేమం, సమగ్ర అభివృద్ధి, సామాజిక సమానత్వం లక్ష్యంగా అందరూ కలిసి పనిచేయాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించినట్లు తెలుస్తోంది. ఈ మర్యాదపూర్వక భేటీ రాజకీయ, సామాజిక వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ప్రజా సమస్యల పరిష్కారం, సామాజిక ఐక్యత, అభివృద్ధి దిశగా సానుకూల ఆలోచనలతో జరిగిన ఈ సమావేశం రాష్ట్ర రాజకీయాల్లో ప్రాధాన్యత సంతరించుకుంది.

## ఆహ్వానం

తేదీ: 12-07-2026 (ఆదివారం)
సమయం: ఉదయం 09:00 గంటలకు
నార్కట్‌పల్లి మండల కేంద్రంలోని రాశి కంపెనీ సమీపంలో, నార్కట్‌పల్లి--మునుగోడు రహదారిపై జ=×ఖీ నిధులతో నిర్మించనున్న =ాదీ (రైల్వే ట్రాక్‌పై ఫ్లైఓవర్ బ్రిడ్జ్) నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడనుంది.



ముఖ్య అతిథులుగా విచ్చేయువారు:
రోడ్లు ద భవనాల శాఖ, సినిమాటోగ్రఫీ శాఖ మాత్యులు
గౌరవ శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారు
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ద నకిరేకల్ శాసనసభ్యులు
గౌరవ శ్రీ వేముల వీరేశం గారు
భువనగిరి పార్లమెంట్ సభ్యులు
గౌరవ శ్రీ చామల కిరణ్ కుమార్ రెడ్డి గారు

ఈ చారిత్రాత్మక అభివృద్ధి కార్యక్రమానికి నార్కట్‌పల్లి మండలంలోని సర్పంచ్‌లు వివిధ హోదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, చీూఖ×, యూత్ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు, అభిమానులు మరియు ప్రజలు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా మనవి.

నోట్:
ప్రింట్ ద ఎలక్ట్రానిక్ మీడియా సోదరులు, సోషల్ మీడియా ప్రతినిధులు మరియు ప్రజలందరూ దీనిని వ్యక్తిగత ముఖ్యమైన సమాచారంగా భావించి, సకాలంలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని మనవి.
"అభివృద్ధే లక్ష్యం -- ప్రజల సంక్షేమమే ధ్యేయం."
ఇట్లు
జేరిపోతుల భరత్ కుమార్
లిమేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ నార్కెట్ పల్లి
మరియు
మండలం సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు - నార్కెట్ పల్లి





**నకిరేకల్ నియోజకవర్గం :-**

నార్కెట్‌పల్లి మండలం బ్రహ్మణవెల్లంల గ్రామానికి చెందిన శ్రీ చెరుపల్లి రఘుపతి గారు పద్మశాలి సంఘం సహకార సొసైటీ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు సంఘ సభ్యుల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ పద్మశాలి సంఘ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారి రైతు ఆశీర్వాద సభ ముగించుకొని సత్తుపల్లి నియోజకవర్గం లో పలు కార్యక్రమాల్లో పాల్గొని వారి కుటుంబాన్ని పరామర్శించిన డాక్టర్ పిడమర్తి. రవి వంగ సుబ్బయ్య గారు మాజీ ఎమ్మెల్యే వారి కుటుంబాన్ని పరామర్శించారు మాలికల నాగేశ్వరరావు గారి కుటుంబాన్ని పరామర్శించారు ఈ కార్యక్రమంలో దుర్గారావు మిద్దెల రవి తదితరులు పాల్గొన్నారు



నిన్న ఖమ్మం జిల్లా చింతకాని మండలం జగన్నాథపురంలో ఏర్పాటు చేసిన"రైతు ఆశీర్వాద సభ" లో ముఖ్య అతిథిగా గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు హాజరై
రైతు భరోసా నిధుల విడుదలతో పాటు రైతులకు ఈ-పట్టాదార్ పాస్‌బుక్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శాసనమండలి చైర్మన్ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ గార్లతో కలిసి హాజరైన శాసనమండలి చైర్మన్ శ్రీ గుత్తా సుఖేందర్ రెడ్డి గారు. అలాగే గౌరవ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, తదితర అధికారులు, లబ్ధి దారులు హాజరయ్యారు.




తెలంగాణ నీటిపారుదల రంగానికి శాశ్వత ముద్ర వేసిన ప్రఖ్యాత ఇంజనీరు శ్రీ నవాబ్ అలీ నవాజ్ జంగ్ బహదూర్ గారి జయంతి సందర్భంగా, ఆయన స్ఫూర్తిదాయక కృషిని స్మరిస్తూ ఇంజనీర్స్ అందరికీ 'తెలంగాణ ఇంజనీర్స్ డే' శుభాకాంక్షలు..
మీ.
శ్రీమతి చింతల నిర్మల గోవర్ధన్ రెడ్డి గారు.
తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ మహిళ వైస్ ప్రెసిడెంట్

## దేవరకొండ నియోజకవర్గ పరిధిలోని యువతకు చక్కని అవకాశం.....




తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 1500 కండక్టర్ పోస్టుల భర్తీకి ప్రభుత్వం అనుమతి...
పదో తరగతి మార్కులు ఆధారంగా ఉద్యోగుల ఎంపిక..ప్రత్యేక రాష్ట్రం అనంతరం తొలిసారి రెగ్యులర్ కండక్టర్ నియామకాలు...
నేనావత్ బాలు నాయక్
శాసనసభ్యులు - దేవరకొండ









# జిల్లా కాంగ్రెస్ కమిటీ నూతన పదవులకు ఎంపికైన నాయకులకు ఎమ్మెల్యే బాలు నాయక్ శుభాకాంక్షలు

**నల్లగొండ, జులై 11 ( అన్వేషనేత్రం ప్రతినిధి):**

నల్లగొండ జిల్లా కాంగ్రెస్ కమిటీలో నూతనంగా వివిధ బాధ్యతలకు ఎంపికైన నాయకులకు దేవరకొండ శాసనసభ్యులు శ్రీ నేనావత్ బాలు నాయక్ గారు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులుగా నియమితులైన శ్రీ ఆలంపల్లి నర్సింహా గారు, శ్రీ ముక్కమల్ల వెంకటయ్య గౌడ్ గారు, ప్రధాన కార్యదర్శులుగా ఎంపికైన శ్రీ కుక్కల గోవర్ధన్ రెడ్డి గారు, శ్రీ హనుమంతు వెంకటేష్ గౌడ్ గారు, శ్రీ ఊట్కూరు వేమన్ రెడ్డి గారు, శ్రీ ఎరుకల వెంకటయ్య గౌడ్ గారు, శ్రీ మేకల రాజేందర్ రెడ్డి గారు, శ్రీ కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి గారు, అధికార ప్రతినిధిగా శ్రీ ముచర్ల యాదగిరి గారు, కార్యదర్శులుగా శ్రీ జర్పుల భద్య నాయక్ గారు, శ్రీ నల్లవెల్లి రాజేష్ రెడ్డి గారు, శ్రీ లోకసాని కృష్ణయ్య గారు, శ్రీ వీరబోయిన యల్లయ్య యాదవ్ గారు, శ్రీ మద్దిమడుగు రామస్వామి గారికి ఎమ్మెల్యే బాలు నాయక్ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్



పార్టీ సిద్ధాంతాలు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నూతన బాధ్యతలు చేపట్టిన నాయకులు అంకితభావంతో పనిచేయాలని ఆకాంక్షించారు. పార్టీ బలోపేతమే లక్ష్యంగా గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ప్రతి కార్యకర్తతో సమన్వయం చేసుకుంటూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ కోసం నిస్వార్థంగా, క్రమశిక్షణతో పనిచేసే ప్రతి కార్యకర్తను పార్టీ నాయకత్వం గుర్తిస్తుందని, వారి సేవలకు తగిన గుర్తింపు, గౌరవం, బాధ్యతలు లభిస్తాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పార్టీ అభివృద్ధి కోసం శ్రమించే వారికి భవిష్యత్తులో మరిన్ని అవకాశాలు వస్తాయని అన్నారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన నాయకులంతా జిల్లా కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు, రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు సమిష్టిగా కృషి చేయాలని ఎమ్మెల్యే బాలు నాయక్ పిలుపునిచ్చారు.

## బీఆర్ఎస్ నేతపై పోలీసుల దాడి ఘటనపై చిరుమర్తి లింగయ్య ఆగ్రహం

### ఎస్సై సతీష్‌పై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలి: మాజీ ఎమ్మెల్యే డిమాండ్



**నల్లగొండ, జులై 11 ( అన్వేషనేత్రం ప్రతినిధి) :**

యాదాద్రి భువనగిరి జిల్లా నకిరేకల్ నియోజకవర్గం రామన్నపేట మండలంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు బద్దుల రమేష్‌పై పోలీసులు దాడి చేశారంటూ వచ్చిన ఆరోపణలను నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య తీవ్రంగా ఖండించారు. చేనేత సహకార సంఘ ఎన్నికల బందోబస్తు పేరుతో రామన్నపేట పోలీసులు కక్షపూరితంగా వ్యవహరించి రమేష్‌పై దాడికి పాల్పడ్డారని ఆయన ఆరోపించారు. తీవ్ర గాయాలతో రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రమేష్‌ను పరామర్శించిన అనంతరం స్థానిక సీఐతో మాట్లాడిన ఆయన, ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ముఖ్యంగా ఎస్సై సతీష్‌పై శాఖాపరమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన చిరుమర్తి లింగయ్య, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయని విమర్శించారు. ప్రజల హక్కులను కాపాడాల్సిన పోలీసులు అధికార పార్టీ



ఒత్తిళ్లకు లోనై చట్టాన్ని ఉల్లంఘించడం సరికాదని అన్నారు. నకిరేకల్ నియోజకవర్గంలో కొంతమంది పోలీసులు రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గి వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. పోస్టింగ్‌లను కాపాడుకునేందుకు కొందరు అధికారులు అధికార పార్టీ నేతలకు అనుకూలంగా పనిచేస్తున్నారని విమర్శించారు. చేనేత సహకార సంఘ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి మద్దతు తెలిపేందుకు వెళ్లిన బద్దుల రమేష్‌పై ఎలాంటి ప్రేరేపణ లేకుండానే దాడి జరగడం వెనుక ఎస్సై సతీష్ వ్యవహారశైలి కనిపిస్తోందన్నారు. విద్యార్థి నాయకుడిగా, ప్రజాప్రతినిధిగా ఎన్నో ఏళ్లుగా ప్రజలకు సేవలందించిన రమేష్‌పై ఉద్దేశపూర్వకంగా దాడి చేశారని ఆరోపించారు. ఇటీవలే గుండె శస్త్రచికిత్స చేయించుకున్న వ్యక్తిపై విచక్షణారహితంగా దాడి చేయడం అమానుషమని అన్నారు. బీఆర్ఎస్ నాయకులు, సామాజిక మాధ్యమాల్లో పార్టీ అభిప్రాయాలను వెల్లడిస్తున్న కార్యకర్తలను పోలీస్ స్టేషన్లకు పిలిపించి బెదిరింపులకు గురిచేస్తున్నారని చిరుమర్తి లింగయ్య ఆరోపించారు. ప్రజా సమస్యలపై ప్రశ్నించే నాయకులను భయపెట్టే చర్యలను తమ పార్టీ సహించబోదని స్పష్టం చేశారు. అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న వారిపై చట్టపరంగా పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. బద్దుల రమేష్‌పై దాడి చేసిన ఎస్సై సతీష్ బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రమేష్ కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని పేర్కొన్నారు.

# ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పిస్తాం ..మంత్రి పొన్నం

**నల్లగొండ, జులై 11 (అన్వేషనేత్రం ప్రతినిధి):**

తెలంగాణ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 48 గంటల వ్యవధిలోనే మహిళలకు ఉచిత బస్ సౌకర్యం కల్పించామని రాష్ట రోడ్డు రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం హుజుర్నగర్ లో 3.52కోట్ల రూపాయల ఖర్చుతో నిర్మిస్తున్న బస్సు స్టేషన్ నిర్మాణానికి రాష్ట్ర ఆహార పౌరసరఫరాలు మరియు నీటి పారుదల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి తో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ 3.52 కోట్ల రూపాయలతో బస్సు స్టేషన్ నిర్మాణం చేసుకోవడం చాలా సంతోషంగా ఉన్నదని, తెలంగాణ వ్యాప్తంగా 10,173 ఆర్టీసీ బస్సుల ద్వారా ప్రజలను గమ్యస్థానాలకు చేర్చడం జరుగుతుందని, 35 లక్షల మహిళలు మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం చేస్తున్నారని ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణాన్ని అందించడం ద్వారా ఇప్పటివరకు 326 కోట్ల ప్రయాణాలు పూర్తయ్యాయని, మహిళలకు 11,400 కోట్ల రూపాయల మేర



ప్రయోజనం చేకూర్చామని అన్నారు. మహిళా సంఘాలకు 600 బస్సులను అందించి ఆర్టీసీని బలోపేతం చేస్తున్నామని, కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వెళ్తుందని పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. తదుపరి ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలోని ప్రతి పేదవాడి కడుపు నింపేందుకు సన్న బియ్యంతో పాటు, మహిళలు ఉచితంగా ప్రయాణించేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. హుజూర్నగర్ లో బస్టాండ్ నిర్మాణంతో ప్రయాణాలు మరింత సులభతరం అవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ వై నాగిరెడ్డి, జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, పెరిక కార్పొరేషన్ చైర్మన్ దొంగరి వెంకటేశ్వర్లు, మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ రాధికా, మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్, ఆర్డీవో శ్రీనివాసులు, తహసిల్దార్ కవిత పట్టణ ప్రజలు తదితరులు అధికారులు పాల్గొన్నారు

## పెండింగ్ డీఏలు, వేతన సవరణ కమిషన్‌ను వెంటనే అమలు చేయాలి: టీఎస్‌యూటీఎఫ్



**నల్లగొండ, జులై 11 ( అన్వేషనేత్రం ప్రతినిధి ):**

పెండింగ్‌లో ఉన్న కరవు భత్యాలు (డీఏలు) విడుదల చేసి, వేతన సవరణ కమిషన్ (పీఆర్సీ) సిఫార్సులను వెంటనే అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ సమాఖ్య (టీఎస్‌యూటీఎఫ్) రాష్ట్ర కార్యదర్శి పెరుమాళ్ల వెంకటేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టీఎస్‌యూటీఎఫ్ నల్లగొండ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ప్రాథమికోన్నత పాఠశాలలో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న డీఏలను వెంటనే విడుదల చేయడంతో పాటు, వేతన సవరణ కమిషన్ నివేదికను స్వీకరించి 43 శాతం ఫిట్‌మెంట్ ప్రకటించాలని కోరారు. అలాగే ఆరోగ్య కార్డులు అందజేయడం, పెండింగ్ బిల్లులను విడుదల చేయడం వంటి అంశాలను తక్షణమే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం (సీపీఎస్) రద్దుకు చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. పట్టణాల్లో జనాభా పెరుగుతున్న నేపథ్యంలో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా కొత్త పాఠశాలలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. అలాంటప్పుడు పాఠశాలల సంఖ్యను నాలుగు వేలకే పరిమితం చేయాలనే ఆలోచన సమంజసం కాదని పేర్కొన్నారు. ఇలాంటి నిర్ణయాలు మధ్యతరగతి, పేద, బడుగు బలహీన వర్గాల విద్యార్థులపై ప్రతికూల ప్రభావం చూపుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుల హక్కులు, సమస్యల పరిష్కారానికి టీఎస్‌యూటీఎఫ్ నిరంతరం పోరాటం చేస్తోందని పేర్కొంటూ, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో సంఘంలో సభ్యత్వం నమోదు చేసుకోవాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ కమిటీ అధ్యక్షుడు సీహెచ్ లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి నరేష్, ఉపాధ్యక్షులు యాస వెంకట్‌రెడ్డి, దాసరి సంధ్యారాణి, సీనియర్ నాయకులు పాలబిందల రాజశేఖర్, జి. సురేందర్, ఎం. నాగబాబు, యాదాద్రి తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నేత బద్దుల రమేష్‌పై దాడి .. ఎస్సైపై చర్యలకు చిరుమర్తి డిమాండ్



**నల్లగొండ, జులై 11 ( అన్వేషనేత్రం ప్రతినిధి ):**

రామన్నపేట మాజీ ఉప మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు (వైస్ ఎంపీపీ) శ్రీమతి బద్దుల ఉమా భర్త, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు బద్దుల రమేష్‌తో రామన్నపేట పోలీసు ఉపనిరీక్షకుడు (ఎస్సై) సతీష్ అనుచితంగా ప్రవర్తించారని, ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య తెలిపారు. రామన్నపేట మండలంలో చేనేత సహకార సంఘ ఎన్నికల సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మద్దతు ప్రకటించేందుకు వెళ్లిన బద్దుల రమేష్‌ను ఎస్సై సతీష్ దుర్భాషలాడడమే కాకుండా భౌతికంగా దాడి చేశారని ఆయన ఆరోపించారు. ఇటువంటి ఘటనలు అత్యంత విచారకరమని, ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని పేర్కొన్నారు. ఈ ఘటనపై ఆగ్రహం వ్యక్తం చేసిన చిరుమర్తి లింగయ్య శనివారం రామన్నపేట పోలీసు స్టేషన్‌కు వెళ్లి పోలీసు వలయాధికారిని (సీఐ) కలిసి వినతిపత్రం అందజేశారు. ఘటనపై సమగ్ర విచారణ జరిపి, సంబంధిత ఎస్సైను వెంటనే విధుల నుంచి సస్పెండ్ చేసి క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సంఘటన వెనుక రాజకీయ ఒత్తిళ్లు, అధికార పార్టీ నాయకుల ప్రేరేపణ ఉండొచ్చన్న అనుమానాన్ని కూడా ఆయన వ్యక్తం చేశారు. ప్రతిపక్ష నాయకులను భయభ్రాంతులకు గురిచేసే చర్యలను బీఆర్ఎస్ పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించదని స్పష్టం చేశారు. దాడి ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎస్సై సతీష్ బేషరతుగా క్షమాపణ చెప్పాలని, సంబంధిత అధికారులు ఆయనపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రామన్నపేట పోలీసు స్టేషన్‌ను ముట్టడించి ప్రజాస్వామ్య బద్ధంగా భారీ స్థాయిలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. అనంతరం గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బద్దుల రమేష్‌ను చిరుమర్తి లింగయ్య పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని ధైర్యం చెప్పారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు అండగా ఉంటారని భరోసా కల్పించారు.

## రూ.713 కోట్ల రోడ్డు అభివృద్ధి పనులకు మంత్రి కోమటిరెడ్డి శంకుస్థాపనలు

### నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో పర్యటన

**నల్లగొండ, జులై 11 (అన్వేషనేత్రం ప్రతినిధి):**

రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఈ నెల 12న (ఆదివారం) నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా పలు కీలక రోడ్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయనున్నారు. ఉదయం 9 గంటలకు నల్లగొండ జిల్లా నకిరేకల్ నియోజకవర్గ పరిధిలోని నార్కెట్‌పల్లి–మునుగోడు రహదారిపై రూ.76 కోట్ల వ్యయంతో నిర్మించనున్న రైల్వే వంతెన (ఆర్‌ఓబీ) పనులకు మంత్రి శంకుస్థాపన చేస్తారు. అనంతరం ఉదయం 11 గంటలకు యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేటలో హామ్ మొదటి దశ, రెండో ప్యాకేజీలో భాగంగా చేపట్టే రహదారుల అభివృద్ధి పనులకు శ్రీకారం చుడతారు. రూ.358.18 కోట్ల అంచనా వ్యయంతో మొత్తం 210.10 కిలోమీటర్ల పొడవున 11 రహదారులను అభివృద్ధి



చేయనున్నారు. మధ్యాహ్నం ఒంటి గంటకు ఆలేరు నియోజకవర్గంలోని వంగపల్లిలో హామ్ మొదటి దశ, మొదటి ప్యాకేజీ కింద చేపట్టే రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తారు. రూ.339.59 కోట్ల వ్యయంతో 109.30 కిలోమీటర్ల మేర ఏడు రహదారుల అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. ఈ పర్యటనలో మొత్తం రూ.773.77 కోట్ల విలువైన రహదారి మౌలిక వసతుల అభివృద్ధి పనులకు మంత్రి శ్రీకారం చుట్టనున్నారు.

## గుండెపోటుతో కాంగ్రెస్ సీనియర్ నేత ఏసురత్నం కన్నుమూత

### నివాళులర్పించిన డీసీసీ అధ్యక్షుడు పున్న కైలాష్ నేత

**నల్లగొండ, జులై 11(అన్వేషనేత్రం ప్రతినిధి) :**



నకిరేకల్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే వేముల వీరేశం బావ, మాజీ వార్డు సభ్యుడు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వంటెపాక ఏసురత్నం శనివారం గుండెపోటుతో కన్నుమూశారు. శుక్రవారం మధ్యాహ్నం గుండెపోటుకు గురికావడంతో ఆయనను హైదరాబాద్‌లోని అపోలో ఆసుపత్రిలో చేర్పించి గుండె రక్తనాళంలో స్టెంట్ అమర్చారు. అనంతరం ఆరోగ్యం మెరుగుపడుతుందనుకున్న తరుణంలో మరోసారి తీవ్ర గుండెపోటు రావడంతో పరిస్థితి విషమించింది. శరీరం చికిత్సకు సహకరించక నాడీస్పందన క్రమంగా తగ్గిపోవడంతో శనివారం తెల్లవారుజామున సుమారు రెండు గంటలకు తుదిశ్వాస విడిచినట్లు వైద్యులు నిర్ధారించారు. తన స్వంత వూరు నకిరేకల్ ఏసురత్నంనివాసంలో భౌతికకాయానికి నల్గొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షుడు పున్న కైలాష్ నేత పూలమాల వేసి, అంతిమయాత్రలో పాడమోసి నివాళులర్పించారు. ఆయన సేవలను స్మరించుకుంటూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఏసురత్నం మృతిపట్ల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, బంధుమిత్రులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే ధైర్యం ప్రసాదించాలని పలువురు ఆకాంక్షించారు.



అన్వేషనేత్రం
RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్ : గోళ్ల రమేష్
తెలుగు దినపత్రిక




# 2027 వన్డే వరల్డ్ కప్‌లో ఓపెనర్‌గా వైభవ్?

టీమిండియా యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ ఇంగ్లాండ్ జట్టుతో జరిగిన టీ20 మ్యాచ్‌లో ఇటీవల అంతర్జాతీయ క్రికెట్లోకి అడుగుపెట్టిన సంగతి తెలిసిందే. ఈ ఘనత సాధించిన అనంతరం వైభవ్ సూర్యవంశీని కేవలం టీ20లకే పరిమితం చేయకుండా వెంటనే వన్డే జట్టులోకి కూడా తీసుకోవాలనే డిమాండ్లు వినిపిస్తున్నాయి. రాబోయే 2027 వన్డే ప్రపంచ కప్‌ను దృష్టిలో ఉంచుకుని టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మతో కలిసి వైభవ్ సూర్యవంశీని ఓపెనర్‌గా బరిలోకి దించాలనే సరికొత్త చర్చకు మాజీ క్రికెటర్లు తెరలేపారు. భారత మాజీ క్రికెటర్ ఎల్.శివరామకృష్ణన్ దీనిపై స్పందిస్తూ.. ఈ యువ ఆటగాడికి విశ్రాంతి ఇవ్వడం కంటే నిరంతరం ఆడే అవకాశం కల్పించాలని ఆయన సూచించారు. అలా చేయడం వల్ల వైభవ్ సూర్యవంశీకి వివిధ రకాల పిచ్‌లు, పరిస్థితులపై అవగాహన రావడంతో పాటు అంతర్జాతీయ స్థాయిలో తప్పుల నుంచి నేర్చుకునే అనుభవం లభిస్తుందని అభిప్రాయపడ్డారు. ఇంగ్లాండ్ జట్టుతో మాంచెస్టర్ వేదికగా రెండో టీ20 మ్యాచ్‌లో కేవలం 15 ఏళ్ల 99 రోజుల వయసులోనే భారత్ తరఫున అరంగేట్రం చేసిన వైభవ్ సూర్యవంశీ.. అతి చిన్న వయస్సులో అంతర్జాతీయ క్రికెట్ ఆడిన భారత ఆటగాడిగా రికార్డు సృష్టించాడు. ఈ మ్యాచ్ లో వైభవ్ కేవలం 10 బంతుల్లో 2 సిక్సర్ల సాయంతో 14 పరుగులు చేసి తన దూకుడును ప్రదర్శించాడు. తాను కూడా 1983లో వెస్టిండీస్‌పై కేవలం 17 ఏళ్ల వయస్సులోనే టెస్ట్ అరంగేట్రం చేసిన విషయాన్ని గుర్తు చేసుకున్న శివరామకృష్ణన్.. జట్టు యాజమాన్యం వైభవ్ సూర్యవంశీపై నమ్మకం ఉంచినప్పుడు అతనికి తగినన్ని అవకాశాలు ఇవ్వాలని సూచించారు. యువ ప్లేయర్‌ను జట్టులోకి తీసుకుని.. ఆ తర్వాత వెంటనే విశ్రాంతి ఇవ్వడం వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదని.. వైభవ్ సూర్యవంశీకి ఇప్పుడు విశ్రాంతి అవసరం లేదని.. ఏడాది పొడవునా ఆడిస్తూనే ఉండాలని శివరామకృష్ణన్ సూచించారు. ఓ బ్యాటర్ గా వైభవ్ సూర్యవంశీకి బౌలర్ల తరహాలో వర్క్ లోడ్ మేనేజ్మెంట్ లేదా ఫిట్నెస్ సమస్యల లాంటివి ఉండవని.. ఎక్కువ సమయం క్రీజులో గడపడం వల్ల అతని ఏకాగ్రత పెరుగుతుందని శివరామకృష్ణన్ పేర్కొన్నారు. వైభవ్ సూర్యవంశీ రాబోయే 20 ఏళ్ల పాటు భారత క్రికెట్‌కు ఉపయోగపడే ఓ గొప్ప పెట్టుబడి అంటూ కొనియాడారు.







# వైభవ్ వన్డే ప్రపంచకప్ కూడా ఆడాలి


## మాజీ క్రికెటర్ లక్ష్మణ్ శివరామకృష్ణన్

టీమిండియా టీనేజ్ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీకి వన్డే ప్రపంచకప్ 2027లో కూడా ఆడే అవకాశం ఇవ్వాలని మాజీ క్రికెటర్ లక్ష్మణ్ శివరామకృషన్ అన్నారు. విశ్రాంతి ఇవ్వకుండా వరుసగా మ్యాచ్‌లు ఆడించాలని టీమిండియా మేనేజ్‌మెంట్‌కు సూచించారు.ఇంగ్లండ్ పర్యటనలో భాగంగా శనివారం మాంచెస్టర్ వేదికగా జరిగిన రెండో టీ20తో వైభవ్ సూర్యవంశీ అంతర్జాతీయ క్రికెట్‌లోకి అరంగేట్రం చేసిన సంగతి తెలిసిందే. తద్వారా అంతర్జాతీయ క్రికెట్‌లోకి అరంగేట్రం చేసిన అతిపిన్న భారత ఆటగాడిగా వైభవ్ చరిత్ర సృష్టించాడు. ఈ క్రమంలో క్రికెట్ గాడ్ సచిన్ టెండూల్కర్ పేరిట ఉన్న 37 ఏళ్ల రికార్డ్‌ను 15 ఏళ్ల వైభవ్ బద్దలు కొట్టాడు. అయితే తన అరంగేట్రాన్ని వైభవ్ ఘనంగా మార్చుకోలేకపోయాడు. 10 బంతుల్లో 2 సిక్స్‌లతో 14 పరుగులే చేసి స్టంపౌట్‌గా వెనుదిరిగాడు.తాజాగా వైభవ్ సూర్యవంశీ గురించి మాట్లాడిన శివరామకృష్ణన్.. వన్డే ప్రపంచకప్‌లో ఆడించాలనే కొత్త డిమాండ్‌ను తెరపైకి తీసుకొచ్చాడు. వైట్‌బాల్ క్రికెట్‌లో టీమిండియా మ్యాచ్ విన్నర్‌గా ఎదుగుతాడని జోస్యం చెప్పాడు. విఫలమైనా అతనికి వరుసగా అవకాశాలు ఇవ్వాలని, విశ్రాంతి పేరిట పక్కన పెట్టవద్దని సూచించాడు. 'వైభవ్ సూర్యవంశీని ఆడించాలని నిర్ణయించుకున్న తర్వాత.. అతనికి తగినన్న అవకాశాలు ఇస్తూనే ఉండాలి. రాబోయే 20 ఏళ్ల పాటు భారత క్రికెట్‌కు అతను ఒక పెద్ద పెట్టుబడిగా మారుతాడు. హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్, కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ అతనికి పూర్తి మద్దతు ఇవ్వాలి. కొన్ని మ్యాచ్‌ల్లో అతను సరిగ్గా ఆడకపోయినా.. అతన్ని జట్టు నుంచి తొలగించకూడదు.అంతేకాకుండా వైభవ్‌కు విశ్రాంతి ఇవ్వాల్సిన అవసరం లేదు. బౌలర్లకు అవసరమైనంత ఫిట్‌నెస్ బ్యాటర్లకు అవసరం లేదు. అతన్ని ఏడాది పొడవునా ఆడిస్తూనే ఉండాలి. ఎక్కువ మ్యాచ్‌లు ఆడటం, బ్యాటింగ్ చేయడం వల్ల అతని మానసిక బలంతో పాటు ఏకాగ్రత పెరుగుతుంది. వైభవ్ సూర్యవంశీ టీ20 ఫార్మాట్‌లో బాగా రాణిస్తే.. అతనికి 50 ఓవర్ల ప్రపంచకప్‌లో కూడా తప్పకుండా అవకాశం ఇవ్వాలి. అతను వైట్‌బాల్ క్రికెట్‌లో భారత ప్రధాన మ్యాచ్ విన్నర్‌గా ఎదుగుతాడు.'అని శివరామకృష్ణన్ జోస్యం చెప్పాడు.

# వరుసగా నాలుగు బంతుల్లో నాలుగు వికెట్లు

క్రికెట్‌లో హ్యాట్రిక్ తీయడమే సంచలనం. వరుసగా మూడు బంతుల్లో మూడు వికెట్లే గొప్ప ఘనత. అలాంటిది నాలుగు బంతుల్లో నాలుగు వికెట్లు తీస్తే.. అది కూడా గేమ్ ఛేజింగ్ ఓవర్ అయిన ఆఖరిదైతే.. ఆ అనుభూతిని మాటల్లో వర్ణించలేం. అలాంటి అరుదైన ఫీట్‌ను శ్రీలంక ఆల్‌రౌండర్ దసన్ షనకా సాధించాడు. అగ్రరాజ్యం అమెరికా వేదికగా జరుగుతున్న మేజర్ లీగ్ క్రికెట్ టోర్నీలో ఈ డబుల్ హ్యాట్రిక్ ఫీట్ సాధించాడు. వరుసగా నాలుగు బంతుల్లో నాలుగు వికెట్లు తీసి మేజర్ లీగ్ క్రికెట్ టోర్నీలో ఈ ఘనతను అందుకున్న తొలి బౌలర్‌గా నిలిచాడు. ఈ సంచలన ప్రదర్శనతో తన జట్టుకు చిరస్మరణీయ విజయాన్ని అందించాడు. ఈ టోర్నీలో సియాటిల్ ఆర్కాస్‌కు ప్రాతినిథ్యం వహిస్తున్న దసన్ షనక.. టెక్సాస్ సూపర్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఈ ఫీట్ సాధించాడు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన సియాటిల్ ఆర్కాస్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లకు 121 పరుగులు చేసింది. కెమరూన్ గానన్ 21 బంతుల్లో 20 పరుగులు చేసి జట్టులో టాప్ స్కోరర్‌గా నిలిచాడు.

అన్వేషనేత్రం
RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్ : గోళ్ల రమేష్
తెలుగు దినపత్రిక






# సుకుమార్ స్కూల్ నుంచి మరో దర్శకుడు

టాలీవుడ్ స్టార్ డైరెక్టర్ సుకుమార్ కేవలం విజయవంతమైన సినిమాలు తెరకెక్కించడమే కాకుండా, ఇండస్ట్రీకి పలువురు ప్రతిభావంతులైన దర్శకులను అందించిన గురువుగా కూడా ప్రత్యేక గుర్తింపు పొందారు. ఆయన వద్ద శిష్యరికం చేసిన అనేక మంది దర్శకులు ప్రస్తుతం టాలీవుడ్‌లో తమకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు. తాజాగా ఆ జాబితాలోకి మరో కొత్త దర్శకుడు చేరనున్నట్లు సినీ వర్గాల్లో జోరుగా ప్రచారం సాగుతోంది. తాజా సమాచారం ప్రకారం.. సుకుమార్ సోదరుడి కుమారుడు బాబీ త్వరలో దర్శకుడిగా పరిచయం కానున్నారు. గత కొంతకాలంగా సుకుమార్ వద్ద అసోసియేట్ డైరెక్టర్‌గా పనిచేసిన బాబీ.. ఆయన సినిమాలతో పాటు పలు ప్రాజెక్ట్‌లలో కీలక బాధ్యతలు నిర్వహించారు. ఇప్పుడు పూర్తి స్థాయి దర్శకుడిగా తన తొలి చిత్రాన్ని తెరకెక్కించేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. బాబీ దర్శకత్వంలో రూపొందనున్న తొలి చిత్రంలో యువ హీరో సిద్ధు జొన్నలగడ్డ నటించే అవకాశాలు ఉన్నట్లు టాలీవుడ్‌లో ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే కథను సిద్ధుకు వినిపించగా, ఆయనకు నచ్చడంతో ప్రాజెక్ట్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం. ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా ఉన్నప్పటికీ, సుకుమార్ క్యాంప్ నుంచి వస్తున్న ప్రాజెక్ట్ కావడం, కథ కూడా నచ్చడంతో సిద్ధు ఈ సినిమాకు అంగీకరించినట్లు సినీ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటివరకు సుకుమార్ వద్ద పనిచేసిన శిష్యుల తొలి చిత్రాలు ఎక్కువగా సుకుమార్ రైటింగ్స్ బ్యానర్‌లోనే రూపొందాయి.

# షూటింగ్‌ల ఒత్తిడి నుంచి రెస్ట్

## యూరప్ టూర్ వెళ్లనున్న ప్రభాస్

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ప్రస్తుతం వరుస క్రేజీ ప్రాజెక్టులతో ఫుల్ బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'స్పిరిట్', హను రాఘవపూడి డైరెక్షన్‌లో వస్తున్న 'ఫౌజీ' చిత్రాలతో పాటు బ్లాక్‌బస్టర్ హిట్స్ 'సలార్', 'కల్కి 2898 ' సీక్వెల్స్ కూడా ఆయన చేతిలో ఉన్నాయి. అయితే.. బ్యాక్ టు బ్యాక్ షూటింగ్‌లతో తీరిక లేకుండా గడుపుతున్న ప్రభాస్, త్వరలోనే కాస్త బ్రేక్ తీసుకోబోతున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ప్రభాస్ హైదరాబాద్‌లో 'స్పిరిట్' సినిమా షూటింగ్‌లో పాల్గొంటున్నారు. హీరో ప్రభాస్ మరియు హీరోయిన్ త్రిప్తి డిమ్రి పై కొన్ని కీలక సన్నివేశాలతో పాటు యాక్షన్ సీక్వెన్స్ చిత్రీకరిస్తున్నారు. ఇక స్పిరిట్ లేటెస్ట్ షెడ్యూల్ పూర్తయిన వెంటనే ప్రభాస్ ఒక చిన్న విరామం తీసుకోనున్నారు. సుమారు పదిరోజుల పాటు వెకేషన్ కోసం ఆయన యూరప్ వెళ్లనున్నట్లు సమాచారం. యూరప్ టూర్ ముగించుకుని తిరిగొచ్చిన తర్వాత, ప్రభాస్ తన పూర్తి ఫోకస్‌ను 'ఫౌజీ' సినిమాపై పెట్టనున్నట్టుగా తెలుస్తోంది. హను రాఘవపూడి దర్శకత్వంలో పీరియాడిక్ లవ్ స్టోరీగా రాబోతున్న ఈ చిత్రంతో ఇమాన్వి హీరోయిన్‌గా పరిచయమవుతోంది. ఇప్పటికే షూటింగ్ చివరి దశకు చేరుకోగా.. బ్యాలెన్స్ షూటింగ్‌ను కంప్లీట్ చేసే ఎ÷-లానింగ్‌లో ఉన్నాడు డార్లింగ్. ఆ తర్వాత స్పిరిట్ పూర్తి చేసి.. కల్కి 2 సెట్స్‌లో జాయిన్ అవనున్నాడు. ఇక ఆ తర్వాత సలార్ 2 సెట్స్ పైకి వెళ్లనుంది. ప్రస్తుతానికి ప్రభాస్ ఈ భారీ లైనప్‌తో బిజీగా ఉన్నాడు. అందుకే.. ఒక స్మాల్ బ్రేక్ తీసుకుంటున్నాడని చెప్పొచ్చు.



# విజయ్ జన నాయగన్‌కు ఎ సర్టిఫికెట్

తమిళనాడు సీఎం, నటుడు విజయ్ కథానాయకుడిగా, హెచ్.వినోద్ దర్శకత్వంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిన 'జన నాయగన్' చిత్రం ఎట్టకేలకు సెన్సార్ పనులు పూర్తి చేసుకుంది. దాదాపు ఏడు నెలల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత సెన్సార్ బోర్డు ఈ సినిమాకు 'ఏ' సర్టిఫికెట్‌ను జారీ చేసింది. అయితే మొత్తం మూడు గంటల నిడివితో ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ సినిమాలో దాదాపు 12 కీలక మార్పులు చేయాలని బోర్డు సూచించింది. ఇందులో భాగంగా విజయ్ నేతృత్వంలోని రాజకీయ పార్టీ 'తమిళగ వెట్రి కళగం' ప్రస్తావన ఉన్న డైలాగ్‌లను పూర్తిగా తొలగించాల్సి ఉంటుందని. అలాగే 'అంబేద్కర్ చట్టం' అనే డైలాగ్‌ను మార్చాలని, ఓ పుస్తకం కవర్‌పై అంబేద్కర్ ఉన్న విజువల్స్‌ను సవరించాలని బోర్డు స్పష్టం చేసింది.




Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434